విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 257 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 22 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 257 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

## ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలేదు



దిల్లీ: దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాఅన్నారు. దిల్లీలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను అణచివేయడానికి భారత బలగాలు గత పదేళ్లుగా శాయశక్తులా కృషి చేస్తున్నాయని.. అయినప్పటికీ ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియ లేదన్నారు. డ్రగ్స్, భారత వ్యతిరేక చర్యలు, ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడా నికి ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుంచి ఇప్పటి వరకు దేశాన్ని రక్షించడానికి 36,468 మంది పోలీసులు ప్రాణాలు కోల్పో యారని .. వారి త్యాగాల వల్లే దేశం సురక్షిత ంగా ఉందని అమిత్ షా అన్నారు. గత ఏడాది కాలంలో దాదాపు 216 మంది పోలీసు సిబ్బం ది విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పో యారని పేర్కొన్నారు. వీరి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదన్నారు. "మా పదేళ్ల పాలనలో జమ్ము కశ్మీర్, వామపక్ష అతివాద ప్రభావిత ప్రాంతాల్లో శాంతి నెలకొంది. అయినా మా పోరాటాన్ని ఆపం. కశ్మీర్‌లో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించే కుట్రలు, చొరబాట్లకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాము" అని షా అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు అమిత్ షా నివాళులర్పించారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులు జరిపిన ఆకస్మిక దాడిలో మరణించిన పోలీసులు, ఇతర అధికారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం: సీఎం చంద్రబాబు



విజయవాడ: విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడట ంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొను గోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం.

**సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి.. సీసీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేకపోయారు..**

సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు.

**ఉచిత ఇసుకపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

రాష్ట్రంలోని ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు, లభ్యత పెంచేందుకు సీనరేజ రద్దు చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు మార్గాల్లో తరలింపు అధికంగా జరుగుతోందని, ఆయా మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానంపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఉచిత ఇసుక విధానం నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు కూడా ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. "గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు అనుమతిచ్చాం. ఇసుక తీసుకెళ్లేవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలి. రీచ్‌లలో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేటుకు అప్పగింతపై ఆలోచించాలి" చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## విమానాలకు బెదిరింపులు పంపితే జీవిత ఖైదే..

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరిక



అమరావతి: విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన నేడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని.. దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తోందని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విధివిధానాలను మనం అనుసరించాలని ఆయన వ్యాఖ్యానించారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి (మిగతా 3వ పేజీలో)

## ఎంవీవీకి చెందిన సంస్థల్లో సోదాలు చేశాం: ఈడీ




విశాఖపట్నం: మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు చెందిన సంస్థల్లో సోదాలు నిర్వహించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. ఈ నెల 19న విశాఖలోని ఐదు ప్రదేశాల్లో సోదాలు చేసినట్లు స్పష్టం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ఉల్లంఘించి రూ.200 కోట్ల విలువైన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా అన్యాక్రాంతంపై దర్యాప్తు చేసినట్లు తెలిపింది. " వృద్ధులు, అనాథ గృహాల కోసం ప్రభుత్వం ఈ భూమిని కేటాయించింది. ఆరిలోవ పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టాం" అని ఈడీ పేర్కొంది.

## డయేరియా.. మృతుల కుటుంబాలకు పవన్ ఆర్థికసాయం



గుర్ల: విజయనగరం జిల్లాలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. నెల్లిమర్ల మండలం ఎస్.ఎస్.ఆర్.పేట వద్ద గుర్ల తాగునీటి పథకాన్ని ఆయన పరిశీలించారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడారు. అతిసారం వ్యాప్తి కారణాలపై కలెక్టర్‌తో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తామన్న ఆయన.. వ్యక్తిగతంగా మృతుల కుటుంబాలకు రూ. 1లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు." గత ప్రభుత్వ తప్పిదాలు మాకు వారసత్వంగా వచ్చాయి. గుర్లకు వెళ్లే చంపావతి నీరే కలుషితమైంది. గత ప్రభుత్వం కనీసం మంచినీరు అందించలేకపోయింది. విచారణకు సీనియర్ ఐఏఎస్ విజయానంద్‌ను నియమించారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తాం. మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.1లక్ష సాయం ప్రకటిస్తున్నా" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# మహారాష్ట్రలో కాంగ్రెస్ కీలక జాగ్రత్తలు-హర్యానా సీన్ రిపీట్ కాకుండా !




న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే ఫలితాలు మాత్రం పూర్తి భిన్నంగా వచ్చాయి. అంటే సర్వే సంస్థలకు కూడా అందనంతగా కాంగ్రెస్ పార్టీ తప్పటడుగులు వేసింది. అయితే దీన్ని మర్చిపోవడమే కాకుండా ఆ తప్పుల్ని తిరిగి మహారాష్ట్రలో చేయకుండా కాంగ్రెస్ జాగ్రత్తలు తీసుకుంటోంది. ముఖ్యంగా కూటమి విషయంలో కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. నవంబర్ 20న ఒకే దశలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహావికాస్ అఘాడీలో భాగంగా శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గంతో కలిసి పోటీ చేస్తోంది. దీంతో టికెట్ల కేటాయింపు అంశం చాలా కీలకంగా మారింది. అయితే హర్యానాలో టికెట్ల పంపకాల విషయంలో తప్పటడుగులు వేసిన కాంగ్రెస్ ఈసారి మాత్రం మిత్రపక్షాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. తాజాగా మహారాష్ట్ర ఎన్నికల కోసం ఏఐసీసీ 11 మంది సీనియర్ పరిశీలకులతో పాటు ఇద్దరు సీనియర్ సమన్వయకర్తల్ని కూడా నియమించింది. వీరితో జరిగిన భేటీలో వచ్చిన సూచనల మేరకు మిత్రపక్షాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని నిర్ణయించింది. అలాగే దళిత-ముస్లింల ఓట్లు బలంగా ఉన్న రాష్ట్రంలో, లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రంలో ఆ పార్టీ ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తోంది. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇక్కడ అత్యధికంగా 13 సీట్లు గెల్చుకుంది. దీంతో ఇప్పుడు వాటి ఆధారంగా మిత్రపక్షాల కంటే ఎక్కువ సీట్లు అడుగుతోంది. అదే సమయంలో వారితో బంధం చెక్కుచెదరకుండా చూసుకుంటోంది. అలాగే హర్యానా తరహాలో రెబెల్స్ పోటీలో లేకుండా జాగ్రత్త పడుతోంది. మరోవైపు మహారాష్ట్ర ఎన్నికల్లో ఐదు గ్యారంటీలు ఇవ్వాలని భావిస్తోంది. ఇందులో ఓటర్లకు ఇంటింటికి నగదు చెల్లింపులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 10 కిలోల ధాన్యాలు, చౌకైన విద్యుత్ , నిరుద్యోగ భృతి వంటి కొన్ని వాగ్దానాలు చేయబోతున్నట్లు నేతలు చెప్తున్నారు. అలాగే కుల గణన హామీ కూడా ఉంటుందని చెప్తున్నారు. రెండేళ్ల క్రితం ఇలాంటి గ్యారంటీలతో హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ ఎన్నికల్ని కాంగ్రెస్ గెల్చుకుంది. అలాగే కుల సమీకరణాల విషయంలోనూ హర్యానాలో జాట్లకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి మిగిలిన ఓట్లు కోల్పోయిన సీన్ ను రిపీట్ చేయరాదని భావిస్తోంది.

## నెల రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకొస్తాం: సురేశ్ కుమార్




అమరావతి: డ్రోన్ కాన్ఫరెన్స్‌లో రెండు ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ కార్యదర్శి సురేశ్‌కుమార్ తెలిపారు. డ్రోన్ కార్పొరేషన్ అధికారులతో కలిసి రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం జరుగుతుందని, డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ కూడా సర్టిఫైడ్ ఏజెన్సీగా నిలుస్తుందని చెప్పారు. డ్రోన్ కార్పొరేషన్ ద్వారా డ్రోన్ పైలట్ శిక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు." తిరుపతి ఐఐటీతో నాలెడ్జ్ పార్ట్‌నర్‌షిప్ ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఎంవోయూ కోసం చాలా కంపెనీల నుంచి దరఖాస్తులు వస్తున్నాయి. వాటిని అధ్యయనం చేసి ఓ విధానం ప్రకారం ఎంవోయూ చేస్తాం. డ్రోన్ ఎకో సిస్టమ్ కోసం స్ట్రాటజీ ఫ్రేమ్‌వర్క్ కాన్సెప్ట్ పేపర్ విడుదల చేస్తాం. దానిని డ్రోన్ కాన్ఫరెన్స్‌కు వచ్చే వారికి అందజేస్తాం. సలహాలు స్వీకరించి నెల వ్యవధిలో డ్రోన్ పాలసీ తీసుకొస్తాం. మంగళవారం డ్రోన్లతో నిర్వహించబోయే కార్యక్రమం దేశంలోనే అతి పెద్దది. విజయవాడ పున్నమి ఘాట్‌లో కృష్ణా నది పక్కనే 5,500 డ్రోన్లతో షో నిర్వహిస్తున్నాం. సాయంత్రం 6.30 నుంచి రాత్రి. 8.30 వరకు డ్రోన్ షో ఉంటుంది. దీంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి" అని సురేశ్‌కుమార్ వివరించారు.

## 'డీజీపీని చేతులు జోడించి అభ్యర్థించిన సీఎం'.. ఏం జరిగిందంటే?



పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో నాటకీయ సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగంగా పూర్తి చేయాలంటూ డీజీపీ అలోక్‌రాజ్‌ను సీఎం చేతులు జోడించి అభ్యర్థించడంతో అంతా షాక్ అయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కొత్తగా ఎంపికైన 1,239 మంది పోలీస్ అధికారులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ సందర్భంగా సీఎం నీతీశ్ ప్రసంగిస్తూ మధ్యలో ఆగి డీజీపీ వైపు చూస్తూ.. 'త్వరగా రిక్రూట్‌మెంట్ జరిగేలా చూస్తారా?' అని చేతులు జోడించి అడిగారు. దీంతో షాకైన డీజీపీ.. ఆయనకు సెల్యూట్ చేశారు. మైక్ వద్దకు వెళ్లి మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలు అమలు చేసేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. త్వరితగతిన రిక్రూట్‌మెంట్ పూర్తి చేసి.. పటిష్టమైన శిక్షణ అందిస్తామన్నారు. దీంతో సీఎం ఆయనకు థాంక్స్ చెప్పారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బిహార్‌లో శాంతి భద్రతలపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్న తరుణంలో సీఎం ఈ విధంగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

## జగన్ అసెంబ్లీకి రండి.. ఇద్దరం ముచ్చటించుకుందాం: అయ్యన్న



నాతవరం: అసెంబ్లీ సమావేశాలకు జగన్‌ను ఆహ్వానిస్తున్నానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇద్దరం ముచ్చటించుకుందామన్నారు. నాతవరం మండలం పెద్దగొలుగుండపేటలో జరిగిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకు వచ్చా. తాండవ గేటు మరమ్మతు పనులు పూర్తి చేయించాం. పంట సీజన్ ప్రారంభమైన వెంటనే కొత్త గేట్లు ఏర్పాటు జరిగింది. పోలవరంపై తాండవ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ అంచనా వ్యయం రూ. 2,900 కోట్లు. ఈ ఇరిగేషన్ పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా. నర్సీపట్నంలో ఇసుక అక్రమ నిల్వలు పట్టుకున్నాం. ఇసుక అక్రమ నిల్వలకు మాజీ ఎమ్మెల్యే బినామీ కారణం. ఇసుక అక్రమ నిల్వలకు రూ. 18 కోట్ల జరిమానా పడింది. గుమ్మడిగొండ, అల్లిపూడిలో ఇసుక తవ్వకాల్లో దోపిడీ జరిగింది" అని అయ్యన్న పేర్కొన్నారు. అనంతరం నాతవరం మండలంలో రూ.1.4 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

# ఎడిటోరియల్

## మేధకు 'కృత్రిమ' గ్రహణం

మేధ మనిషికి ఒక వరంబీ అది ఒక్కోసారి గంద్రగోళంతో నిండడం ఒక శాపం. మేధ సవ్యంగా, స్పష్టంగా పనిచేసినప్పుడు మనిషి ఎన్నో అద్భుతాలు సృష్టించగలడుబీ అది అయోమయపు డొంకలా, బంకలా మారి వెర్రితలలు వేసినప్పుడు వాటిని తనే కూలదోసుకుని, తనూ పడిపోగలడు. కృత్రిమ మేధగా మనం అనువదించుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' మనిషి మేధ సృష్టించిన మహాద్భుతాలలో ఒకటి. ఆ కృత్రిమ మేధ తన సృష్టికి మూలమైన మనిషిలోని సహజ మేధను హరించి, తనే అసలు మేధగా మారబోతోందా!? ప్రస్తుతం మానవాళి ముఖాన వేలాడే ఓ ఆసక్తికరమైన ప్రశ్న ఇది. 'కృత్రిమ మేధ' ఈరోజున సర్వత్రా చర్చనీయమవుతున్న సాంకేతికాద్భుతం. ఆశాభావాన్ని మించి అది ఆందోళనను రేపడం చూస్తున్నాం. ఇంకోవైపు, అది ఆవిష్కరించే ఫలితాలకు ఆశ్చర్య చకితులమూ అవుతున్నాం. సృష్టికి ప్రతిసృష్టి అనే పౌరాణిక ఊహకు అత్యధునాతన ఉదాహరణ ఇదే. ఇది కృత్రిమమైన కాలో, చెయ్యో అమర్చుకోవడం కాదు, ఏకంగా కృత్రిమ మేధనే తెచ్చి అతికించుకోవడం. మనిషి తన మేధతో చేసే పనులన్నీ కృత్రిమ మేధతో చేయిస్తున్నాడు. సాహిత్య రంగంలోనే చూడండి... ఓ నాలుగైదు వాక్యాల కవితనిచ్చి దానిని కథగా మార్చమని అడిగితే కృత్రిమ మేధ క్షణాలలో మార్చి చూపిస్తోంది. గహనమైన ఓ బృహద్గ్రంథం పేరు మాత్రం ఇచ్చి అందులోని సారాంశాన్ని నాలుగైదు పేరాలలో చెప్పమని అడిగితే చటుక్కున చెబుతోంది. అంతే అవలీలగా, అవ్యవధిగా ఒక భాష నుంచి ఇంకో భాషకు తర్జుమా చేసి అందిస్తోంది. ఆకాశమే హద్దుగా ఏదైనా చేయగలుగుతోంది. అదింకా పూర్తిగా నిర్దుష్టతను, నిర్దిష్టతను తెచ్చుకుని ఉండకపోవచ్చు. కానీ, తెచ్చుకునే రోజూ ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. అదే జరిగి, మనిషి కృత్రిమ మేధకు పూర్తిగా దాసోహమై క్రమంగా తన సహజ మేధను కోల్పోయే పరిస్థితి వస్తుందాబీ కృత్రిమ మేధే సహజ మేధగా మారుతుందా? ఆసక్తి కన్నా ఎక్కువగా భయాన్ని రేపుతున్న ప్రశ్నలివి. కృత్రిమ మేధే సహజ మేధ కన్నా నాణ్యమైనదయ్యే అవకాశమూ లేకపోలేదు. ఎందుకంటే, సహజ మేధలో ఉండే గంద్రగోళం అందులో ఉండదు. అది ఎల్లవేళలా సూటిగా, స్పష్టంగానే కాదుబీ సహజ మేధకు సాధ్యం కానంత సత్వరంగా పనిచేస్తుంది. సహజ మేధలా అది అలసిపోవడం, మందగించడం లాంటివి ఉండవు. మనిషి అటువంటి కృత్రిమ మేధపై మరీ ఎక్కువగా ఆధారపడితే ఏమవుతుంది? లక్షల సంవత్సరాల మానవ అస్తిత్వంలో నిరుపయోగాలుగా మిగిలిన అపెండిక్స్, తోకఎముక లాంటి తొమ్మిది శరీర భాగాల సరసనే అతని సహజ మేధ కూడా చేరుతుందా?! ఇది మరీ విపరీత ఊహ అనుకున్నా, సహజ మేధ పదును తగ్గే ప్రమాదం మాత్రం తప్పకుండా ఉంటుంది. వివిధ సాంకేతిక సాధనాల వినియోగం దరిమిలా ఇతర శరీరభాగాల విషయంలో ఇప్పటికే మనకది అనుభవంలోకి వచ్చింది కూడా! ఇటీవలి మరో సాంకేతికాద్భుతమైన ఇంటర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాలనే చూడండిబీ సహజ మేధకు పనీ, పదునూ తగ్గుతున్న ఆనవాళ్ళు వాటిలో ఇప్పటికే కనిపిస్తున్నాయి. నేటి శాస్త్రవిజ్ఞాన ఆవిష్కరణలన్నీ యూరప్ వేదికగా మతనిర్బంధాల నుంచి సహజ మేధ బయటపడి సాంస్కృతిక పునరుజ్జీవన రూపంలో సంపూర్ణ వికాసం చెందుతూ వచ్చిన ఫలితాలేనని మనకు తెలుసు. మన దగ్గర ఉపనిషత్తుల కాలం అలాంటి వికాసాన్ని చూసింది. ఏదైనా ఒక అంశాన్ని అన్ని కోణాల నుంచీ కూలంకషంగా, సవిమర్శకంగా పరిశీలించడం, చర్చించడం, వ్యక్తీకరించడం అనే క్రమశిక్షణ అలా పాదుకుంటూ వచ్చింది. శ్రద్ధతోపాటు, తీరికా అందుకు అవకాశమిచ్చింది. పత్రికల వంటి ఆధునిక మాధ్యమాలలో స్థలకాల పరిమితులు ఆ క్రమశిక్షణను కొంత పలుచన చేసినా, గ్రంథముద్రణ ఆ లోటును చాలావరకూ పూరించగలిగింది. అదే సామాజిక మాధ్యమాలకు వస్తే, భావప్రకటన అనూహ్యమైన ప్రవాహవేగాన్ని తెచ్చుకోవడంతో ఆ క్రమశిక్షణ గణనీయంగా కొడి గట్టడం చూస్తున్నాం. వాటిలో అణువు నుంచి బ్రహ్మాండం వరకూ చర్చకు రాని అంశమే ఉండదు. కాకపోతే... లోతైన అధ్యయనమూ, అవగాహన, బహుముఖ పరిశీలనలకు బదులు రెండు, మూడు వాక్యాల అలవోక వ్యాఖ్యలకూ, పాక్షిక తీర్మానాలకూ, అపరిపక్వ నిర్ధారణలకూ అవి పరిమితమవు తున్నాయి. సహజ మేధలో తప్పిన ఆ క్రమశిక్షణను కృత్రిమమేధ అందిపుచ్చుకుంటున్నందుకు సంతోషించాలా, సహజ మేధ మొద్దుబారుతున్నందుకు విచారించాలా?! సామాజిక మాధ్యమాలు భావప్రకటనను అందరికీ అందుబాటులోకి తేవడం గొప్పే మేలే కానీబీ సహజ మేధకు అది చేస్తున్న కీడు సంగతేమిటి? ఎలక్ట్రానిక్ మీడియా సహా అధునాతన మాధ్యమాలు ప్రజాస్వామికమైన చర్చనూ, అధ్యయనాన్నీ పలుచన చేస్తున్న తీరును నీల్ పోస్ట్‌మన్ అనే అమెరికన్ రచయిత ఎప్పుడో నలభై ఏళ్ల క్రితమే ఎత్తిచూపాడు. అబ్రహాం లింకన్ కాలం నుంచీ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో గంటల తరబడి ఎంత కూలంకషంగా వాగ్వాదాలు జరిగేవోబీ ఎలక్ట్రానిక్ మీడియా వచ్చాక వాటి సమయం ఎలా హరించుకుపోయిందో 'ఎమ్యూజింగ్ అవర్ సెల్ఫ్స్ టు డెత్' అనే పుస్తకంలో ఆయన వివరిస్తాడు. ఆయన ప్రభావం మరెందరి మీదో పడి ప్రచార మాధ్యమాలు సహా అత్యాధునిక సాంకేతిక విజ్ఞాన దుష్ప్రభావాల వైపు చూపు మళ్లించింది. ఆ క్రమంలోనే క్రిస్ హెడ్జెస్ అనే అమెరికా రచయిత 'ఎంపైర్ ఆఫ్ ఇల్యూజన్' అనే పుస్తకం వెలువరించాడు. మనం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం తోసుకువచ్చిందా?!

# ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి

- పదివేల రూపాయల గౌరవవేతనం ఇవ్వాలి
- 4 నెలల బకాయిలు చెల్లించాలి
- రాజీనామా చేసిన వాలంటీర్లను కొనసాగించాలి



రాయల్ జర్నలిజం, (అన్నమయ్య జిల్లా బ్యూరో)అక్టోబర్ 21:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ మరియు అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకుహా సోమవారం నాడు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద జాతీయ రహదారి నుండి కలెక్టరేట్ వద్దకు మొదటగా ప్రదర్శనగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు అనంతరంహా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా.. సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు, వాలంటీర్ల అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి మహేష్ అధ్యక్షులు నరసింహులు, అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు తపాయి వెంకటేష్‌హా లు మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల కాలము నుండి వాలంటీర్లు కేవలం 5000 రూపాయల జీతంతో గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్లు చేసిన సేవ వర్ణించలేనిదని.. అలాంటి వాలంటీర్లను.. గతంలోహా ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడుహా ఎన్నికల హామీ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లను కేవలం 5000 రూపాయలు జీతం ఇస్తూ వైకాపా ప్రభుత్వం వెట్టి చాకిరి చేపించుకుంటున్నదని .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినహా వెంటనే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పదివేల రూపాయలు జీతం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాలుగు నెలలు అవుతున్నప్పటికీహా వాలంటీర్ల గోష కనపడలేదా వినపడలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.హా నాలుగు నెలల నుండి గౌరవ వేతనము లేక అనేక మంది వాలంటీర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రకరకాల కారణాలతోటి వాలంటీర్ల కడుపు కొట్టడం మంచి సంప్రదాయం కాదని వెంటనే వాలంటీర్లను కొనసాగించి తక్షణమే పదివేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పాలకులు రాజకీయ ఒత్తిళ్లతో చిరు ఉద్యోగులను రాజీనామా చేపించి వాలంటీర్ల కడుపు కొట్టారని అలా బలవంతంగా రాజీనామా చేపించిన వాలంటీర్లను యధావిధిగా మళ్లీ ఉద్యోగాలలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి తిరుమల లడ్డు పైన ఉన్న శ్రద్ధహా మద్యపానం పైన ఉన్న శ్రద్ధ ల్యాండ్ వైను సాండ్‌హా పైన ఉన్న శ్రద్ధ ఎందుకు లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులైనటువంటి చిరు ఉద్యోగుల వాలంటీర్లను ఆదుకునేటువంటి శ్రద్ధ ఎందుకు చూపు లేకపోతున్నదో ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లను సచివాలయంలో విలీనం చేస్తామని చెప్పి ఉద్యోగ భద్రత కల్పిస్తామని నమ్మబలికి.. ఇప్పటివరకు వాలంటీర్‌హా అనే వ్యవస్థనే లేకుండా కనుమరుగు చేయడం.. రాజకీయ ఉద్దేశాలు ఏవైనప్పటికీ కూడా నిరుద్యోగ యువతలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేయాలని ఇచ్చిన ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోకపోతే రాజకీయ నాయకులు ఇచ్చే మాటలకు విలువ ఉండదని అర్థం కింద ఏర్పడుతుందని అటువంటి అవకాశం ఇవ్వకుండా వెంటనే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. వాలంటీర్ల చేస్తున్నటువంటి ధర్నా కార్యక్రమానికి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్, మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా వాలంటీర్ల అసోసియేషన్ నాయకులు వెంకటరమణ, మీనా సాయి కృష్ణ రెడ్డి ప్రసాద్ గంగిరెడ్డి సిద్ధిక్ ఫయాజ్ బేబమ్మ ప్రసాద్ రెడ్డి సుధాకర్ మహేష్ లలిత విజయలక్ష్మి, రెడ్డి సుధీర్ వీరితోపాటు జిల్లా వ్యాప్తంగా వందలాది మంది వాలంటరీలు పాల్గొన్నారు

## నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ నిసార్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు



రామసముద్రం. అక్టోబర్ 21 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలంలోని పెద్దకూర పల్లి పంచాయతీ వైసిపి నాయకులు. సర్దార్ భాష, పెదకూరపల్లి ఉపసర్పంచ్ దొరబాబు, విజయ్ కుమార్, మదనపల్లె నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిసార్ అహ్మద్ మాట్లాడుతూ మీకు అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

## మండలంలోని పాఠశాలకు టాయిలెట్ లిక్విడ్ పంపిణీ : ఎంఈఓ హేమలత



రామసముద్రం, అక్టోబర్21రాయల్ జర్నలిజం: మండలంలోని అన్ని పాఠశాలలకు సోమవారం టాయిలెట్ లిక్విడ్ ను ఎంఈఓ 1హేమలత , ఎంఈఓ2 ఆంజనేయులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ అన్వేష్, సిఆర్పిలు, ఎంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## రామసముద్రం బీసీ కాలనీలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్మిక పనులు



రామసముద్రం. అక్టోబర్ 21 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని బిసి కాలనీలో పారిశుధ్య పనులు చేశారు. అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో బ్లీచింగ్ చల్లించి కాలువలపై పిచ్చి మొక్కలను తొలగించారు. పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల వద్ద నీరు నిల్వ ఉండకూడదన్నారు. వర్షాలు సీజన్ వల్ల వ్యాదులు రాకున్న జాగ్రత్తగా ఉండాలని కాలనీ వాసులకు సూచించారు .ఈ కార్యక్రమంలో మునిస్వామి నాయక్, రెడ్డి రాము, కార్మికులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్: ఎస్సై వెంకటసుబ్బయ్య

రామసముద్రం. అక్టోబర్ 21 రాయల్ జర్నలిజం. మండలంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట చేసినట్లు రామసముద్రం ఎస్ఐ వెంకట సుబ్బయ్య సోమవారం తెలిపారు. మండలంలోని ఆర్ కమతంపల్లి రాగిమాను రచ్చ వద్ద పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. సీఐ రమేశ్ ఆదేశాలతో వెంటనే వెళ్లి పేకాట స్థావరం పై దాడులు జరిపి, 8మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. పట్టుబడ్డవారి నుంచి రూ. 8,450 సీజ్ చేసి, ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామన్నారు.

# పేదవాడికి సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి

రాయల్ జర్నలిజం(బాపట్ల) అక్టోబర్ 21 : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన మంతెన లక్ష్మీ ప్రసన్న కు ఎల్.ఓ.సి రూ. 8,00,000/-, కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన తాండ్ర సాయి శ్రీరామకృష్ణ కు రూ. 2,42,109/-, కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన యనుకుల మురళి కృష్ణ రెడ్డి కి రూ. 1,75,178/-, బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల కి చెందిన జంపని శివ ప్రసాద్ కు రూ. 40,000/-, కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెంకి చెందిన గ్రంథి వెంకటరమణ కు రూ. 37,378/-, బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన దుడ్డు రమేష్ కు రూ. 20,000/- మొత్తం కలిపి రూ. 13,14,645/- ల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు



చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరవీరుల అంకిత భావం వలన సురక్షిత సమాజం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చమకూరి

రాయల్ జర్నలిజం, రాయచోటి అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల ధైర్యం నిబద్ధత అంకిత భావాల వలన సురక్షితమైన సమాజం నిర్మించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం ఉదయం రాయచోటిలోని జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం కేవలం మనం కోల్పోయిన పోలీసులకు సంతాపం తెలిపే రోజు మాత్రమే కాదని సమాజంలోని ప్రజలకు తమ ప్రాణాల కంటే ఎక్కువగా భద్రత కల్పించే వారి ధైర్యానికి, నిబద్ధతకు, అంకితభావానికి సెల్యూట్ చేసే రోజు కూడా అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిజంగా నిస్వార్థంగా ఉండడం, ఆపద వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడడం, గౌరవంగా సేవ చేయడం అంటే ఏమిటో వారు మనకు చూపించారని, వారి నిర్విరామ కృషి వల్లనే మనం మన స్వేచ్ఛ, భద్రత మరియు జీవన విధానాన్ని ఆస్వాదించగలుగుతున్నామని ప్రతి ఒక్కరూ



గుర్తుపెట్టుకోవాలన్నారు. కోవిడ్-19 పై పోరాడుతున్న సమయంలో పోలీస్ వారు లేని సమాజాన్ని మనం ఊహించలేమని, ఆసమయంలో వారు చేసిన నిర్విరామ కృషికి జోహార్లు తెలిపారు. 1999 లో నక్సల్స్ చేతిలో హతమైన ఉమేష్ చంద్ర, ఐపిఎస్, గ్రేహౌండ్స్ ఫోర్సు ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన %ఖ.నా%.వ్యాస్, 2008 లో జరిగిన 26/11 ముంబై అటాక్స్ లో ప్రాణాలు కోల్పోయిన అశోక్ కాంటే లాంటి వాళ్ళు చూపించిన ధైర్యసాహసాలు మనందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వారి త్యాగాలను మరచిపోకూడదని, వారి అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.... పోలీసు అమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట మనందరి కర్తవ్యము అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందని, అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకుపోతూనే ఉన్నామని, ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నం అవుతున్నామన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్నారన్నారు. ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పోలీసులను కోరేది ఏమంటే మనమందరం కష్టపడి ప్రజా రక్షణలో నిమగ్నమై ప్రజల యొక్క ఆస్తులను, వారి ప్రాణాలను కాపాడుతూ... వారికి అవసరమైనప్పుడు మనము ఉన్నాము అని వారికి భరోసా ఇచ్చినప్పుడే, అమరులైన పోలీసులకు నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాలకు కుట్టు మిషన్లు, సైకిళ్లు, తదితర వస్తువులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అందించారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామిలు పాల్గొని అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.

# దాడులకు గురవుతున్న వైసీపీ కార్యకర్తలకు రాక్షరణ కల్పించండి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్21 : కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం పంచాయతీలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కారు డ్రైవర్ నంటూ అధికార పార్టీ మాది అంటూ గ్రామంలో వివాదాల సృష్టిస్తూ వైసిపి పార్టీకి ఓట్లు వేసిన పాపానికి తమపై దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరిచి చంపడానికి చూస్తున్నారని పెద్ద గొల్లపాలెం వైసీపీ సర్పంచ్ నాని అన్నారు. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన నర్రా నాగేంద్ర తో పాటు మరో ఇరువురిపై గ్రామానికి చెందిన పమిడి గోపికృష్ణ పలువురు వ్యక్తులు తీవ్రస్థాయిలో తాడులు చేశారన్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగేంద్ర ని పరామర్శించడానికి గ్రామానికి చెందిన రెండు వందల మంది వైద్యశాలకు చేరుకొని విలేకరులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగేంద్ర పై దాడి చేయడంతో పాటు కారులో తీసుకెళుతున్న క్రమంలో తాము వెంటపడి కారు వెనకే వెళ్లగా క్షతగాత్రు దుని కర్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద దించి దాడి చేసిన వారే బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ తమపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ పెద్ద గొల్లపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో ఏనాడు కూడా టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టలేదని చిన్నపాటి



వివాదాలు వచ్చిన గ్రామస్థాయిలో పెద్దలం మాట్లాడుకుని చర్చించి వివాదాలు లేకుండా ఉంచామని ఆ గ్రామం సర్పంచ్ నాని తెలిపారు. కృష్ణుడి దేవాలయం నిర్మాణం చేపట్టడం టిడిపి వారికి తప్పుగా భావించి తమపై తప్పుడు కేసులు పెడుతూ పోలీసులు చేత తమను బెదిరించి తమపై కేసులు పెట్టించి ఇబ్బందులు గురి చేస్తున్నారని, తమపై దాడులు చేస్తున్నారని పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టిన తామిచ్చిన ఫిర్యాదులను పోలీసులు తీసుకోవడం లేదని తెలిపారు.

**కుమారుడికి పార్టీలకు సంబంధం లేదు**

మాకు పార్టీలకు సంబంధం లేకపోయినా తన కొడుకు పై దాడి చేసి తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని క్షతగాత్రుడు తల్లి నర్రా ముక్కంటమ్మ చెప్పారు. తమ గ్రామంలో గతంలోని గొడవలు లేవని, టిడిపి పార్టీ అధికారం వచ్చాక తమపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని,దేవాలయం నిర్మాణ పనులకు 5000 రూపాయలు సంద ఇచ్చిన కారణంగా తన కుటుంబాన్ని టార్గెట్ చేసి తన కొడుకు పై దాడి చేసి మరల తమపైనే తప్పుడు కేసులు పెట్టారు అన్నారు. తన కొడుకు ఎప్పుడూ కూడా వివాదాలకు దూరంగా ఉండేవాడని కేవలం దేవాలయం నిర్మాణానికి చందా ఇచ్చిన కారణంగా తన కొడుకు పై దాడి చేసి చంపడానికి ప్రయత్నించారని వారిపై పోలీసులు చర్యలు తీసుకొని తమకు రక్షణ కల్పించకపోతే ఊరి వదిలిపెట్టి వెళ్ళిపోతామని క్షతగాత్రుడి తల్లి కన్నీరు పెట్టుకుంది. తన కొడుకు పై దాడి చేయడమే కాక నా మీద పోలీసులు కేసులు కట్టరని తాను బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ కు డ్రైవర్ గా పనిచేస్తున్నానని మీపై తప్పుడు కేసులు పెట్టి మిమ్మల్ని జైలుకు పంపిస్తానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. జరిగిన వివాదంలో దాడి చేశారని చెబుతున్న వారికి కూడా గాయాలయ్యాయని వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.సమాచారం తెలుసుకున్న వైసీపీ నాయకుడు గాదే మధుసూదన్ రెడ్డి, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి,వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు మెరుగు నాగార్జున క్షతగాత్రులను పరామర్శించారు.

# బాలికలు మహిళలకు శాంతి భద్రతలు కల్పించాలి



రాయల్ జర్నలిజం, రాయచోటి, అక్టోబర్21: రాష్ట్రంలో బాలికలు మహిళలకు శాంతిభద్రతలకు రక్షణ కల్పించాలంటూ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.బాలికలు, మహిళలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. ప్రజలకు నమ్మకం, ధైర్యం కలిగేలా దోషులను కఠినంగా శిక్షించాలన్నారునాలుగు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 74 సంఘటనలు జరగడం శోచనీయమన్నారు. నందికొట్కూరు సంఘటన, పిఠాపురం అంశం నుంచి అత్తా కోడళ్లను మానభంగం చేసిన సంఘటన, పుంగనూరు, బద్వేలు సంఘటనలు ఇవన్నీ కూడా దారుణాతి దారుణంగా ఉన్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకుంటామని ఒక స్టేట్ మెంట్ ఇచ్చేసి కంటితుడుపు చర్యగా మాట్లాడేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అలాకాకుండా సంఘటనలు ఎందుకు,ఎలా జరుగుతున్నాయి? ఎలా అరికట్టాలన్న విషయాలపై జిల్లాల వారీగా వరుస సమీక్షలు నిర్వహించి పోలీసులకు ఆదేశాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఎప్పుడూ కూడా మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు పరిపాలన చేయడం కూడా శుద్ధదండగన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరచి మహిళల భద్రత విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడా మాన భంగాలు, అత్యాచారాలు జరగకుండా, ప్రజలకు ధైర్యం, నమ్మకం కలిగేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బద్వేలు సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడే ఏ ఒక్కరికీ అటువంటి ఆలోచనలు రాకుండా ఉండేలా శిక్షించాలన్నారు. పోలీసులకు రాజకీయ నాయకులు పూర్తి స్వేచ్ఛను అందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పసిపిల్లలు, మహిళలపైన అత్యాచారాలు జరుగుచుండడం చాలా బాధ కలుగుతోందన్నారు. వరుసగా జరుగుతున్న సంఘటనల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాలని ఆయన కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల కు ఫీజులో రాయితీ ఇవ్వాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21: బాపట్ల జిల్లా లోని చదువుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల కు ప్రభుత్వం కేటాయించిన 50% శాతం ఫీజు రాయితీకి సంభందించిన జీ వో ను విడుదల చేయాలని, అలాగే జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలానికి ఖాళీ స్థలం కేటాయించాలని, అదేవిధంగా బాపట్ల జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం తరఫున నివేశ స్థలాలు కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఆరోగ్య కార్డులు ఇచ్చి బాపట్ల జిల్లాలో ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా వివాదంలో ఉన్న పర్చూర్ ప్రెస్ క్లబ్ భవనం సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ,జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు అంశాలు తో జిల్లా సంయుక్త కలెక్టర్ ను కలవడం ద్వారా సమిష్టి బాధ్యత తో జర్నలిస్ట్ ల సమస్యలకు పరిష్కారం జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు, అలాగే జాయింట్ కలెక్టర్ కుడా సానుకూలంగా స్పందించారని, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ పర్చూరు ప్రెస్ క్లబ్ శాఖకు సంబందించిన భవనం ఇతరుల ఆధీనంలో ఉన్నదని కుడా తెలిపామని , జాయింట్ కలెక్టర్ ఈ సమస్యలను విని వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించి జర్నలిస్ట్ పిల్లల కు భరోసాగా నిలుస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రెస్ క్లబ్ ట్రెజరర్ బుర్రా ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి బండ్రేడి గోపి, పర్చూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామారావు, గౌరవ అధ్యక్షులు జాన్సన్, సుభాని, భాషా, సెక్రెటరీ రామకృష్ణ,సామ్యూల్, చినగంజం శ్రీనివాసరావు, శ్రీ రామ్ సునీల్, విన్నకోట శ్రీనివాసరావు,జోగి సువర్ణ రాజు,రాజా రమేష్,రాబర్ట్ జాన్ వెస్లీ,భోగ్గవరపు శివా, తదితరులు పాల్గొన్నారు.....

# తెలుగు తమ్ముళ్లు తాసీల్దారుకు వినత పత్రం

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 21: తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలంలో భారీగా భూ అక్రమాలు జరిగినట్లు టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కురబలకోట తహసీల్దార్ తపస్వినికి వినతిపత్రం అందజేశారు. గడచిన ఐదు సంవత్సరాల వైసీపీ పాలనాకాలంలో కురబలకోట మండలంలో అనేక భూఅక్రమాలు జరిగాయని అదే తంతు ఇప్పుడు కూడా కొనసాగుతోందని అందులో పేర్కొన్నారు. ముఖ్యంగా అంగళ్లు, కురబలకోట పంచాయతీల్లో భూముల ధరలు బాగా పెరగడంతో కొందరు భూబకాసురుల మాఫియా డీకేటీ భూములు,వంక,రస్తా పోరంబోకు స్థలాలపై పడిందని ఈ స్థలాల్లో లేఔట్లు వేసి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం ఈ రెండు పంచాయతీల్లోనే కాకుండా మండలంలోని ఇతర పంచాయతీల్లోనూ ఇలాంటివి చాలానే ఉన్నాయని ఇవి మాత్రమే కాకుండా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలపేరుతో మంజూరు చేసిన ఇంటిపట్టాలు అర్హులకు కాకుండా అనర్హులకు ఎక్కువ లబ్ధి చేకూర్చినట్లు ఆరోపించారు. కంటేవారిపల్లె, ముదివేడు,తెట్టు,



అమ్మచెరువుమిట్టతో పాటు ఇతర లేఔట్లలో ఇచ్చిన ఇంటిపట్టాలపై సమగ్ర విచారణ జరపాలని, ప్రభుత్వ,డీకేటీ భూములు,వంక, రస్తా పోరంబోకు స్థలాల్లోని లేఔట్లను తొలగించి ఆ భూములను ప్రభుత్వ స్వాధీనం చేయాలని కోరారు. తెట్టులో గతంలో ఉన్న కుమ్మరిగుంతలు చెరువును చదునుచేసి ప్లాట్లువేసి విక్రయించగా, దిగువబోయపల్లె, అంగళ్లు,కురబలకోట, కంటేవారిపల్లె, సర్కారుతోపు, అమ్మచెరువుమిట్ట ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన భూములపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం అందజేసినవారిలో టీడీపీ సీనియర్ నాయకుడు జంగా రాఘవరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజారెడ్డి, జనసేన మండల కన్వీనర్ మనోజ్, శివారెడ్డి,శ్రీనివాసులు,రామ్మూర్తి, జీవరత్నం,చలపతి,భాను తదితరులు ఉన్నారు.

# విమానాలకు బెదిరింపులు పంపితే జీవిత ఖైదే..

(మొదటి పేజీ తరువాయి)

జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు.అక్టోబర్ 14 నుంచి పలు విమానాలకు దాదాపు 100 బెదిరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నా మని చెప్పారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతో కూడా చర్చిస్తున్నట్లు వివరించారు. ''గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అను కోవడం లేదు. హోంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం'' అని కేంద్ర మంత్రి చెప్పారు. శనివారం ఒక్కరోజే 30కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా.. ఆదివారం సైతం 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తోపాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఇండిగో, విస్తారా, ఎయిరిండియాకు చెందిన విమానాలు ఆరు చొప్పున ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపుల గురించి సంబంధిత అధికారులకు తెలియ జేశామని, వారి ఆదేశాల మేరకు భద్రతా విధానాలను పాటిస్తున్నామని విమాన యాన సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ఈ వారంలో 90కిపైగా విమానా లకు బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ నకిలీవేనని అధికారులు తేల్చారు.

# చింతకాయ వ్యాపారి ఖాదర భాష హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు



రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 21:-కురబలకోటకు చెందిన చింతకాయల వ్యాపారి వేంపల్లి ఖాదర్ బాషా హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. డి.ఎస్.పి కొండయ్య నాయుడు, సిఐ రమేష్, ఎస్సై దిలీప్ కుమార్ తెలిపిన వివరాలు..సోమవారం మీడియాకు వెల్లడించారు.. కురబలకోట సులేమాన్‌హా కువైట్లోహా ఉంటూ అదే ఊరికి చెందిన ఖాదర్ భాషాకు 15000 జీతం ఇచ్చి వ్యవసాయం చేయించేవాడు. సులేమాన్ భార్యతో అక్రమ సంబంధం ఉందన్నహా పుకార్లు రావడంతో పనిలో నుంచి తొలగించి, మేనల్లుడు అబ్దుల్ రహీం కు భూమిని అప్పగించగా ఆగ్రహం పెంచుకున్న ఖాదర్ బాషా అబ్దుల్ రహీంను వారి ఆడవాళ్ళ ముందర తిట్టాడు. సులేమాన్ ఆదేశాలతో ఈనెల 18న రాత్రి ఖాదర్ భాషా ను అరుణ్ కుమార్ తో కలిసి అబ్దుల్ రహీమ్ హత్య చేయగా పట్టుకుని అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు

# సిపిఐ డా. కె నారాయణ చేతుల మీదుగా మెమెంటోను అందుకున్న హరిప్రసాద్



రామసముద్రం.అక్టోబర్ 21 రాయల్ జర్నలిజం. ఆదివారం రాత్రి తిరుపతి గంధమనేనే శివయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా 1947 నుంచి దాదాపు 88 సంవత్సరాల నుండి చిత్తూరు జిల్లాకు సంబంధించి ఏఐఎస్ఎఫ్ సంస్థల పని చేసినటువంటి ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల ఆత్మీయ సమావేశముకు హాజరైన సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కె నారాయణ చేతులు మీదుగా మెమెంటోను రామసముద్రం మండలం పెద్దకురపల్లి పంచాయతీ మనే వారి పల్లి గ్రామం సర్పంచ్ రెడ్డప్ప నాయుడు కుమారుడు హరి ప్రసాద్ నాయుడు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ చేతుల మీదగా మెమెంటోనీ ప్రశంస పత్రాన్ని మెడలను అందించారు. హరి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ చదువుకునే సమయంలో 2013 నుంచి 16 వా సంవత్సరం వరకు చిత్తూర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకునిగా పనిచేశానని నాతో పాటు గతంలో సమస్త ఏర్పడినప్పటి నుంచి పనిచేసిన వారందరూ కూడా రావడం జరిగిందని వారిని కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ చేతుల మీదగా ఈ మెడల్ సీల్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# తప్పుడు కేసులకు భయపడేది లేదు: మెరుగు నాగార్జున

## ప్రతి కార్యకర్తకు వైసిపి అండగా ఉంటుంది



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21: వైసీపీ జెండా నమ్ముకుని ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు,నాయకుడికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు ఎప్పుడూ ఉంటాయని మాజీ మంత్రి బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున అన్నారు. బాపట్ల పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడిగా మెరుగు నాగార్జున కార్యకర్తలతో కలిసి జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి,పోతూ ఉంటాయని పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు ప్రతి ఒక్కరం అండగా నిలిచి ధైర్యాన్ని నింపుతామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నాయకులపై,కార్యకర్తలపై దాడులు చేస్తూ తప్పుడు కేసులు పెడుతున్నారని, ప్రతి ఒక్కదానికి తగిన గుణపాఠం నేర్పిస్తామని తెలుగుదేశం పార్టీ నేతలను హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైసీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేల పై, మాజీ మంత్రులపై,ఎంపీలపై కేసులు పెడుతూ బై భ్రాంతులకు గురిచేస్తున్నారని, తెదేపా పెడుతున్న తప్పుడు కేసులకు వైసీపీలో ఉన్న ఏ కార్యకర్త కూడా భయపడే పరిస్థితి లేదన్నారు. 2027లో జెమిలి ఎన్నికలు జరుగుతాయని ఏపీలో వైసీపీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బాపట్ల జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జిలతో పాటు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రాసలీలలు మరవకముందే మరో బాగోతం

రాయల్ జర్నలిజం, ,( అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 21:-టిడిపి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ భాష చేతిలో మోసపోయాము మాకు న్యాయం చేయండి ముఖ్యమంత్రి గారు అంటూ చంద్రబాబు బాబు ను వేడుకొంటున్న బాధితులు....కమీషన్ కొట్టు... చెక్కు పట్టు...ఎంత చెల్లించిన తీరనిబుణం...టిడిపి నాయకులు గాజుల ఖాదర్ బాషా పై రాసలీలలు మరవకముందే అనతి కాలంలో బయట పడ్డ మరో వివాదం.తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తామంటూ మోసం చేసాడంటూ బాధితుల ఆవేదన చెందారు.రాయచోటిలో రవీంద్ర నగర్ కొ-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ,మదనపల్లి ఇ. ఐ. ఇ /సిటిజన్స్ పేరుతో బాదితుల నుండి తమ స్థలానికి సంబందించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని గృహ నిర్మానాలకు కొ ఆపరేటివ హౌస్ ఫెడ్ ద్వారా రుణాలు సొసైటీ సభ్యులు మంజూరు చేశారు.లబ్ధిదారులకు మంజూరైనా రుణాల చెక్ లు పొందాలంటే గాజుల ఖాదర్ భాషా కు 40 వేలు కమీషన్ కట్టాల్సిందే అంటున్న బాధితులు...సకాలంలో వాయిదాలు చెలించినా అప్పు మాత్రం తీరలేదంటున్న లబ్ధిదారులు.కొ ఆపరేటివ్ హౌస్ ఫెడ్ వారికి చెల్లించ కుండా తమ స్వప్రయోజనాలకు వాడుకొన్న సొసైటీ సభ్యులు.తీసుకున్న రుణం చెల్లించకపోతే ఇంటిని జప్తు చేస్తామంటున్న బ్యాంకర్లు...బోర్డు తిప్పేసిన గాజుల ఖాదర్ భాష...ఎవరి దగ్గరకు వెళ్లిన తన రాజకీయ పలుకుబడి తో అందరినీ సర్దుబాటు చేస్తున్నాడంటున్న బాధితులు.ఏం చేయాలో అర్థంకాని అయోమయ స్థితిలో బాధితులు.గాజుల ఖాదర్ భాష పలు ప్రాంతాలలో పలు పేర్లతో సొసైటీలను ప్రారంభించి తమను మోసం చేసాడంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజా సమస్యా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన బాదితులు



# మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం

రాయల్ జర్నలిజం,రాయచోటి,అక్టోబర్21: మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమనిట్రాఫిక్ సి ఐ విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని చెన్నముక్కపల్లి రింగ్ రోడ్డు నందు ట్రాఫిక్ ఆయన సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వాహనాలపై వెళ్తున్న వారిని బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ %జ×% విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మొదటి సారి మద్యం సేవించి వాహనాలు నడిపుతూ పట్టుపడితే జరిమాన లేదా



3-7 రోజుల వరకు శిక్ష పడుతుందని అలాగే 2 వ సారి మద్యం సేవించి వాహనాలు నడిపుతూ పట్టుపడితే జరిమానా మరియు నెల రోజుల వరకు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# టమాటా ధరల్లో ఊగిసలాట



పుంగనూరు : టమాటా రైతుల్లో ఆందోళన నెలకొంది. రాష్ట్రంలో గత ఏడాది కిలో రూ.200 పలకగా ఈ ఏడాది రూ.70 మించలేదు.వారం పది రోజులుగా ధరలు దిగొస్తున్నాయి. ఓవైపు తోటలు వైరస్ ప్రభావంతో దెబ్బతినగా మరోవైపు వర్షాలతో పూత, పిందె రాలిపోయాయి. సీజన్ ప్రారంభం నుంచి ధరలు ఆశాజనకంగా ఉండటంతో వందలాది ఎకరాల్లో పంటను సాగు చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోనే గాకుండా గుజరాత్, హరియాణా తదితర రాష్ట్రాల్లోనూ టమాటా సాగు చేస్తారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది పొడవునా సాగు చేయడానికి అనుకూల వాతావరణం ఉంది. ప్రస్తుతం అనంతపురం, తమిళనాడులోని ఉడుములపేట, సత్రం ప్రాంతాల్లో దిగుబడులు ప్రారంభం కావడంతో ధరలు తగ్గుతున్నాయి.పదిహేను రోజుల కిందట 15 కిలోల పెట్టె రూ.950 నుంచి రూ.వెయ్యి వరకు విక్రయించారు. ప్రస్తుతం రూ.550- 650 మాత్రమే పలుకుతోంది. పుంగనూరు, పలమనేరు, వి.కోట నుంచి పొరుగు రాష్ట్రంలోని వివిధ పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు.మొక్కలను రెట్టింపు ధరలకు విక్రయించడం, దిగుబడులు పెరగడానికి మందులు, ఎరువులకు రూ.వేలల్లో వెచ్చించాల్సి వస్తోంది. బిందు సేద్యం, కట్టెలు నాటడం, దారం కట్టడం వంటి అదనపు ఖర్చులు సైతం పెరిగాయి.

**రెండు ఎకరాల్లో సాగుచేశా**

రెండు ఎకరాల్లో టమాటా సాగుచేశా. రూ.2 లక్షల వరకు ఖర్చుచేశా. వైరస్ ప్రభావంతో పిందె దశలోనే తోట దెబ్బతింది. ఇప్పటివరకు రూ.లక్ష ఆదాయం వచ్చింది. వైరస్ ప్రభావంతో రెండు, మూడు కోతల్లో ఐదు క్వింటాళ్లు మించి రావు.

# ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి కేసులో నిందితుడి అరెస్ట్.. వెలుగులోకి కొత్త కోణం?



అమరావతి : వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేలుకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసులో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.పెట్రోల్ పోసి నిప్పటించి, ఆమె మృతికి కారకుడైన నిందితుడు విఘ్నేష్‌ని పోలీసులు కడప శివార్లలో అదుపులోకి తీసుకున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నిందితుడు విఘ్నేష్‌కు, బాధితురాలికి మధ్య గత ఐదేళ్లుగా పరిచయం ఉంది. ఇద్దరూ కూడా బద్వేలులోని రామాంజనేయ నగర్ కాలనీకి చెందిన వారే. ఇద్దరూ ప్రేమించుకుంటున్నట్లు తెలుస్తోంది. విఘ్నేష్ ఓ హొటల్లో కుక్‌గా పనిచేస్తున్నాడు. అతడికి ఇటీవలే మరో అమ్మాయితో పెళ్లయింది. ప్రస్తుతం అతడి భార్య గర్భంతో ఉంది. ఆ తరువాత కూడా ఇద్దరి మధ్య పరిచయం అలాగే కొనసాగినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ తనని పెళ్లి చేసుకోవాలని ఈ అమ్మాయి వెంటపడుతోందని నిందితుడు చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు.

**ప్లాన్ ప్రకారమే పెట్రోల్ బాటిల్‌తో..**

తనకు పెళ్లయి, భార్య గర్భంతో ఉన్నప్పటికీ తనని పెళ్లి చేసుకోవాల్సిందిగా మైనర్ బాలిక వెంటపడుతోందని, అందుకే ఆమెను అడ్డం తొలగించుకునేందుకే ఈ పని చేశానని నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. తమ పరిచయం కొనసాగుతున్న క్రమంలోనే శనివారం ఇద్దరం కలుద్దాం అని విఘ్నేష్ ఫోన్ చేయడంతో అమ్మాయి కాలేజ్ ముగించుకుని అతడు చెప్పిన చోటుకు వెళ్ళారు. దారి మధ్యలో ఒక నిర్మానుష్యమైన ప్రాంతంలో కలుసుకున్నారు. అక్కడే కాసేపు సరదాగా గడిపిన తరువాత అమ్మాయి మళ్లీ పెళ్లి ప్రస్తావన తీసుకురావడంతో ఆగ్రహంతో పెట్రోల్ పోసి నిప్పంటించానని నిందితుడు అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు.

**బాధితురాలి మరణ వాంగ్మూలంలో ఏముంది?**

ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలు ఇప్పుడు ప్రాణాలతో లేరు. చనిపోయే ముందు ఆమె ఆస్పత్రిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా జిల్లా జడ్జి ఆమె వద్ద వాంగ్మూలం తీసుకున్నారు. ఆమె మృతికి కారకుడైన నిందితుడిగా చెబుతున్న విఘ్నేష్ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆమె తనని పెళ్లి చేసుకోవాల్సిందిగా బలవంతం పెడుతుండటం వల్లే ఆమెని చంపాల్సి వచ్చిందని విఘ్నేష్ చెబుతున్నారు. కానీ అసలు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందనేది మాత్రం ఆమె జడ్జికి ఇచ్చిన మరణ వాంగ్మూలంలోనే ఉండే అవకాశం ఉంది.

# జీడి పప్పు అ'ధర'హో!



రాజానగరం: గత రెండు, మూడేళ్లుగా జీడి పిక్కల బస్తా (80 కిలోలు) రూ.8 వేలు నుంచి రూ.9 వేలు వరకు ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో సైతం ఇవే ధరలు పునరావృతమవుతూ వచ్చింది. గడిచిన ఆరు నెలల్లో పెట్టుబడులకు వడ్డీ, గింజల ఆరుదల కలిపితే ప్రస్తుతం బస్తా రూ.13,500 పలుకుతోంది. గింజలు నిల్వ చేసే అవకాశం లేకపోవడంతో రైతులు ఎప్పటి గింజలను అప్పుడే విక్రయించేశారు. పూర్వపు తూర్పు గోదావరి జిల్లాలో రంపచోడవరం, గోకవరం, నర్సీపట్నం ప్రాంత జీడిపప్పు నాణ్యతకు ప్రసిద్ధిగా వ్యాపారులు చెప్తున్నారు. మన ప్రాంతంలో భారీ పరిశ్రమలు స్వల్పంగా ఉండగా... కుటీర పరిశ్రమలు, దుకాణాలు విరివిగా నడుస్తున్నాయి. మన ప్రాంతం నుంచి జీడిపప్పును బెంగళూరు. మంగుళూరు, హైదరాబాదు ప్రాంతాలకు నిత్యం ఎగుమతి చేస్తుంటారు.

**బస్తాకు దిగుబడి...**

నాణ్యమైన జీడి పిక్కలు (80 కిలోల) బస్తాకు 20 కిలోల వరకు పప్పు దిగుబడి వస్తుంది. నాసిరకం అయితే 16 కిలోలు వస్తుంది. జీడి పిక్కల నుంచి చిన్నపాటి ముక్క, నూకతో పాటు తొక్కలు కూడా వృథా కావపోవడం విశేషంగా చెప్పొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలుగా కొనసాగుతున్న ఇవి అనేక మంది మహిళలకు జీవనోపాధి కల్పిస్తున్నాయి.

**మార్కెట్లో ప్రస్తుత ధరలు...**

జీడి పప్పు ప్రస్తుత మార్కెట్లో మంచి డిమాండ్ సంతరించుకుంది. గత రెండు, మూడేళ్లుగా చూస్తే జీడి పప్పు ఈ సీజన్లో కిలో రూ.550 నుంచి రూ.600 వరకు ఉండేది. ప్రస్తుతం కిలోకి సరాసరి రూ.200 వరకు పెరగడంతో కొనుగోలు చేసేందుకు వెనకాడే పరిస్థితి నెలకొని, అమ్మకాలు సైతం తగ్గాయని వ్యాపారులు వివరిస్తున్నారు. జీడి పప్పు (జంబో గుండు) రకం ప్రస్తుతం కిలో రూ.900 ?నుంచి రూ.950 వరకు, నెం.2 రకం గుండు రూ.800 వరకు, బద్ద రూ.650 నుంచి రూ.750 వరకు వున్నాయి. గతంలో ఈ సీజన్లో కిలో రూ.550 నుంచి రూ.600 వరకు వున్న జీడి పప్పు ప్రస్తుతం కిలోకి సరాసరి రూ.200 వరకు పెరగడంతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులు రాక అమ్మకాలు సైతం తగ్గాయని వ్యాపారులు వాపోతున్నారు.

# శ్రీకాళహస్తి దర్శనం తరువాత ఏ దేవాలయానికి వెళ్లకూడదా..?



అమరావతి : తిరుమల తిరుపతిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు శ్రీవారి దర్శనం ముగియగానే చుట్టూ ఉన్న అన్ని దేవాలయాలను దర్శించుకునేందుకు వెళుతుంటారు.పాపనాశనం.. కాణిపాకం.. చివరగా శ్రీకాళహస్తిని దర్శించుకుంటారు. ఇక చివరగా శ్రీకాళహస్తిని దర్శించుకున్న తరువాత మరే దేవాలయానికి వెళ్లకూడదని చెబుతారు.. అలా వెళితే అరిష్టం అనే ఆచారం హిందూ సంప్రదాయంలో కొనసాగుతూ వస్తోంది. అసలు ఎందుకు అలా చేయాలి.. శ్రీకాళహస్తి దేవాలయాన్నే ఎందుకు చివరగా దర్శించుకోవాలి.. శ్రీకాళహస్తి దర్శనం తరువాత మరో గుడికి ఎందుకు వెళ్లకూడదు.. వెళితే ఏమవుతుంది. నేరుగా ఇంటికే ఎందుకు వెళ్లాలి..? ఆ వివరాలను తెలుసుకుందాం.పంచభూతాల నిలయం ఈ విశాల విశ్వం. గాలి, నింగి, నేల, నీరు, నిప్పు ఇవే పంచభూతాలు. వీటికి ప్రతీకలుగా భూమి మీద పంచభూత లింగాలు వెలిశాయి. అందులో ఒకటే చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలిసిన వాయులింగం. అయితే ఇక్కడి గాలిని స్పర్శించిన తరువాత ఏ ఇతర దేవాలయాలకు వెళ్లకూడదనదే ఆచారం. అందులో నిజం లేకపోలేదు. సర్పదోషం.. రాహుకేతువుల దోషం ఇక్కడికి వచ్చాక పూర్తిగా నయమవుతుంది. శ్రీకాళహస్తిలోని సుబ్రమణ్య స్వామి దర్శనంతో సర్పదోషం తొలగుతుంది. ప్రత్యేక పూజలు చేసుకున్న తరువాత నేరుగా ఇంటికే చేరాలని చెబుతారు ఇక్కడి పూజారులు. కారణం దోష నివారణ జరగాలంటే శ్రీకాళహస్తిలో పాపాలను వదిలేసి ఇంటికి వెళ్లడమే.తిరిగి ఏ ఇతర దేవాలయాలకు వెళ్లినా దోష నివారణ ఉండదనేది అక్కడి పూజరులు చెబుతున్నారు. గ్రహణాలు.. శని బాధలు.. పరమశివుడికి ఉండవని, మిగతా అందరు దేవుళ్లకి శని ప్రభావం.. గ్రహణ ప్రభావం ఉంటాయని చెబుతున్నారు. దీనికి మరోక ఆధారం.. చంద్రగ్రహణం. ఈ రోజున కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమల తిరుపతి దేవస్థానంతో సహా అన్ని దేవాలయాలు మూసివేస్తారు. గ్రహణానంతరం సంప్రోక్షణ జరిపి అప్పుడు పూజలు ప్రారంభిస్తారు. కానీ గ్రహణ సమయంలో శ్రీకాళహస్తి దేవాలయం మాత్రం తెరిచే ఉంటుంది. అంతే కాదు రోజంతా ప్రత్యేక పూజలు జరుగుతూనే ఉంటాయి. అందుకే ఇక్కడ దర్శనం చేసుకున్నాక ఇక ఇతర దైవం దర్శనం అవసరం లేదన్నది పండితుల మాట. ఇవీ.. దాని వెనుక ఉన్న కారణాలు.

# ఏపీకి 'దానా' తుఫాన్ ముప్పు.బయటకు రావొద్దని ఆదేశాలు !



అమరావతి : ఏపీకి 'దానా' తుఫాన్ ముప్పు వచ్చి పడింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉత్తర అండమాన్‌పై అల్పపీడనం కేంద్రీకృతం అయింది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ.రేపటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎల్లుండి తుఫాన్‌గా మారనుందట వాయుగుండం.ఈ తుఫాన్‌కు 'దానా'గా నామకరణం చేయనుందట ఐఎండీ. ఈ నెల 24న ఒడిశా, బెంగాల్ తీరానికి తుఫాన్ చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీంతో రెండు రోజుల పాటు కోస్తాలో తేలిక పాటి వర్షాలు ఉన్నట్లు సమాచారం అందుతోంది. 24, 25 తేదీల్లో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచనలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఏపీకి 'దానా' తుఫాన్ ముప్పు ఉన్న తరుణం లోనే జనాలు బయటకు రావొద్దని కోరింది వాతావరణ శాఖ.

# ఎగిరిపోయిన విమానం పైకప్పు..చివరికి ఏమైందంటే



అమరావతి : మీరు 24,000 అడుగుల ఎత్తులో ఉన్నట్లు ఊహించుకోండి.. అకస్మాత్తుగా మీ విమానం పైకప్పు ఎగిరిపోతుంది..అప్పుడు మీకు ఏమి అనిపిస్తుంది? మీ పరిస్థితి ఏంటి?అలోహా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 243 హవాయిలోని హిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి హొనోలులుకి బయలుదేరింది. ఈటేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ రాబర్ట్ షోర్న్‌థైమర్ పెద్ద పేలుడు శబ్దాన్ని విని, ఏదో సమస్య ఉన్నట్లు గుర్తించాడు. పైకప్పు భాగం అకస్మాత్తుగా చిరిగిపోయి ఎగిరిపోయింది. దీనివల్ల క్యాబిన్‌లో వేగంగా డికంప్రెషన్ ఏర్పడింది. ఇది ప్రయాణీకులను భయభ్రాంతులకు గురిచేసింది.ఈ ప్రమాదకరమైన పరిస్థితిలో పైలట్ సిబ్బంది భయపడకుండా ధైర్యంగా ఉన్నారు. పైలట్ స్కోర్న్‌థైమర్ నైపుణ్యంగా అత్యవసర ల్యాండింగ్ కోసం విమానాన్ని సిద్ధం చేయడం ప్రారంభించాడు. క్రూ సభ్యులు త్వరగా ఆక్సిజన్ మాస్క్‌లు ధరించమని, వారి సీట్‌బెల్ట్‌లను కట్టుకోమని ప్రయాణికులను అప్రమత్తం చేశారు. విమానం పైకప్పు పోయినప్పటికీ, విమానం ప్రధాన నిర్మాణం చెక్కుచెదరకుండా ఉంది. అది విడిపోకుండా నిరోధించింది. ప్రయాణీకుల సహకారం, పైలట్ సంకల్పం ఈ విపత్కర పరిస్థితిలో చాలా మంది ప్రాణాలు కాపాడాయి.సంక్షోభ సమయాల్లో, సరైన నిర్ణయం తీసుకోవడం, పైలట్ సిబ్బంది కృషి చేయడం ద్వారా ప్రమాదాన్ని ఎదుర్కోవడం సాధ్యమవుతుందనడానికి ఈ సంఘటన ఉదాహరణగా పనిచేస్తుంది. విమాన భద్రత, విమానయాన పరిశ్రమలో ఇది ఒక ముఖ్యమైన పాఠంగా మారింది. అటువంటి పరిస్థితులలో పైలట్, సిబ్బంది ప్రదర్శించే ధైర్యం, సాహసం ఎంతోమంది ప్రాణాలను రక్షిస్తాయి.

# కొత్త నిర్ణయం తీసుకున్న చంద్రబాబు.. ఇక వారికి దబిడి దిబిడే!



అమరావతి : అపర మేధావి చాణక్యుడు చాలా రాజకీయ నీతి సూత్రాలు చెప్పాడు. అందులో ఒకటి రాజు అనేవాడు.. ప్రతి రోజూ సామాన్యులను ఓ గంట కలవాలి. అలా కలవడం వల్ల.. సామాన్య పేద ప్రజలు రాజు పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుస్తుంది.అలాగే.. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇది మామూలు సూత్రం కాదు. దీన్ని ఎవరైతే నిర్లక్ష్యం చేస్తున్నారో, వారు అధికారాన్ని కోల్పోతున్నారు. 2014-19లో అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబు.. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని లైట్ తీసుకున్నారు. దాంతో ప్రజలు కూడా ఆయన్ని లైట్ తీసుకున్నారు. 2019-24 పాలనలో అప్పటి సీఎం వైఎస్ జగన్ కూడా.. గ్రౌండ్ లెవెల్‌లో రియాలిటీని అర్థం చేసుకోలేదు. ఫలితంగా ఘోర పరాజయం పొందారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు వంతు వచ్చింది. 4 నెలలు తిరిగే సరికి.. ప్రభుత్వ పాలన తేడా కొడుతోందని ఆయనకు అర్థమైంది.టీడీపీకి అనుకూలంగా ఉండే కొందరు.. పాలన గాడి తప్పుతోందనీ, క్షేత్ర స్థాయిలో గ్రూపులు పెరిగాయనీ, దందాలు, మామూళ్లు ఎక్కువయ్యాయని విమర్శలు చెయ్యడం మొదలుపెట్టారు. ముఖ్యంగా ఉచిత ఇసుక విషయంలో ఎక్కడికక్కడ పార్టీ సభ్యులే కమిషన్లు దండుకుంటున్నారనీ, పేదల రక్తాన్ని పీల్చేస్తున్నారనే విషయాలు సీఎం దాకా చేరాయి. దాంతో అలర్టైన ఆయన.. ఇలాగే ఊరుకుంటే.. 2019 రిజల్ట్, 2029లో రిపీట్ కాగలదు అనే ఆందోళన సీఎం చంద్రబాబులో మొదలైంది. అందుకే ఆయన ఇటీవల పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల సమావేశంలో గట్టిగానే క్లాస్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ కీలక కమిటీని కూడా వేసినట్లు తాజాగా తెలిసింది.

**పంచ సభ్య కమిటీ:**ఎమ్మెల్యేల పనితీరును గమనించడానికి, నిరంతరం వారి ప్రతి కదలికనూ పరిశీలిస్తూ ఉండేందుకు సీఎం చంద్రబాబు.. అంతర్గతంగా పార్టీలో.. పంచ సభ్య కమిటీ అనేది ఒకటి వేసినట్లు తెలిసింది. ఈ కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. వీరు నిరంతరం ఎమ్మెల్యేలను కనిపెట్టుకుంటూ ఉంటారు. ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పుల్ని కనిపెడుతూ.. ఎప్పటికప్పుడు క్లాస్ తీసుకోవడమే ఈ కమిటీ పని. తప్పు చేసిన ఎమ్మెల్యేలకు ఈ కమిటీ వార్నింగ్ ఇస్తుంది. అయినా మళ్లీ తప్పు చేస్తే.. నెక్స్ట్ సీఎం చంద్రబాబు దగ్గర వారు వాలిపోవాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా వార్నింగ్ ఇస్తారు. అప్పటికీ ఆ ఎమ్మెల్యేల తీరు మారకపోతే, పార్టీ తరపున కఠిన చర్యలు తప్పవు. కొత్త ఎమ్మెల్యేలు, సీనియర్లు అందరికీ ఇది వర్తిస్తుంది అని చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది.

**మంచిదే:**ఇలాంటి కమిటీ ఉంటే మంచిదే. ఇటీవల లిక్కర్ షాపుల విషయంలో కూడా టీడీపీ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు చెప్పినా, చాలా మంది ఎమ్మెల్యేలు తమ అనుచరులను సిండికేట్లుగా మార్చి.. దక్కించుకున్నారనే ఆరోపణలున్నాయి. పథకాల అమలులో కూడా క్షేత్రస్థాయిలో, ప్రజల్లో కొంత అసహనం ఉంటోందనే వార్తలొస్తున్నాయి. ఓవరాల్‌గా ఈ నాలుగు నెలల పాలనపై ప్రజల్లో సంతృప్తి గానీ, అసంతృప్తిగానీ రెండూ కూడా పెద్దగా లేవనే టాక్ వినిపిస్తోంది. అసంతృప్తి లేకపోతే అది కూటమి పార్టీలకు మంచిదే. కానీ.. గ్రౌండ్ రియాల్టీకి దూరమైతే మాత్రం.. సమస్యలు తప్పవు. అందుకే చంద్రబాబు ముందుగానే మేల్కొన్నారనీ, పాలనపై పట్టు జారకుండా ఆయన జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

# వైసీపీకి భారీ షాక్: అస్త్ర సన్యాసంలో నలుగురు ఉద్దండులు



అమరావతి : ఏపీ ప్రతిపక్షం వైసీపీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నాయకులు ఒక్కొక్కరుగా కాదు.. మూకుమ్మడిగానే ఆ పార్టీని వదిలేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, సామినేని ఉదయ భాను వంటి ఆది నుంచి వైసీపీతో కలిసి నడిచిన నాయకులు పార్టీ మారిపోయారు.ఇక, మధ్యలో వచ్చి.. మధ్యలోనే వెళ్లిపోయిన నాయకులకు లెక్కేలేదు. ఈ పరంపర కొనసాగుతూనే ఉంది.ఇక, ఇప్పుడు నలుగురు ఉద్దండ నాయకులు కూడా.. వైసీపీకి గుడ్ బై చెప్పేందుకు రెడీ అవుతున్నట్టు పక్కాగా తెలుస్తోంది. వీరంతా సామాజిక వర్గాల పరంగా.. స్థానికంగా కూడా బలమైన నాయకులు కావడం గమనార్హం. అంతేకాదు.. ప్రజా క్షేత్రంలోనూ పలు విజయాలు అందుకుని.. పదవులు కూడా అనుభవించి న వారే కావడం మరింత ఆసక్తిగా మారింది. వీరిలో తొలి పేరు ధర్మాన ప్రసాదరావు. 2) ముద్రగడ పద్మనాభం. 3) ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు 4) గడికోట శ్రీకాంత్ రెడ్డి. వీరంతా త్వరలోనే వైసీపీకి రాం రాం చెప్పనున్నట్టు సొంత పార్టీలోనే చర్చ సాగుతోంది.

**1) ధర్మాన ప్రసాదరావు :** వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత ఆప్తుడిగా ఉన్న ధర్మాన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు. ఆయన వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఆయన కుమారుడిని వైసీపీలో చేర్చేందుకు ప్రయత్నించినా.. స్థానికంగా జనసేన వైపు ధర్మాన కుమారుడు మొగ్గు చూపుతున్నారు. దీంతో ధర్మాన రాజకీయాల నుంచితప్పుకొని తన కుమారుడిని జనసేనలోకి పంపిస్తారని చర్చ సాగుతోంది.

**2) ముద్రగడ పద్మనాభం:** కాపు ఉద్యమంతో హైలెట్ అయిన.. కేంద్ర మాజీ మంత్రి కూడా. ఎన్నికలకు ముందు వైసీపీ పంచన చేరారు. జనసేన అధినేత పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తానని శపథం చేశారు. ఓడించకపోతే.. పేరు మార్చుకుంటానని చెప్పి.. రెడ్డిగా మార్చుకున్నారు. ఇప్పుడు ఈయన కూడా రాజకీయాలకు పూర్తిగా దూరం కావాలని నిర్ణయించుకున్నట్టు అనుచరులు చెబుతున్నారు.

**3) ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు:** వైసీపీలో ఆది నుంచి ఉన్నారు. ఈయన అల్లుడే కిలారు రోశయ్య. గతంలో పొన్నూరు నుంచి విజయం దక్కించుకున్నారు. ఈ ఏడాది ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా పోటీ చేశారు. అయితే.. ఓడిపోయారు. ఆ తర్వాత.. ఇటీవల జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ పరిణామాలతో ఉమ్మారెడ్డిపై వైసీపీ నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో ఇక, వృద్ధాప్యం కూడా వెంటాడుతున్న నేపథ్యంలో ఉమ్మారెడ్డి అసలు రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఇటీవల అసలు ఆఫీసుకు కూడా రావడం మానేశారు.

**4) గడికోట శ్రీకాంత్‌రెడ్డి:** కడప జిల్లా రాయచోటి మాజీ ఎమ్మెల్యే. జగన్‌తో కలిసి నడిచి.. కలిసి తిరిగిన తొలి నాయకుడు కూడా.. ఈయనే. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి నిజాయితీప రుడిగా పేరు తెచ్చుకున్నారు. తాజా ఎన్నికల్లో గడికోట ఓడిపోయారు. కానీ, పార్టీ పరంగా ఆయనకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయిందన్న ఆవేదన ఆయనలో ఉంది. మంత్రి పదవిని ఆశించినా ఇవ్వలేదు. ముందు చీఫ్ విప్ ఇచ్చి.. తర్వాత తీసేశారు. ఈ పరిణామాలతో ఇక, రాజకీయాలు చాలన్నది ఆయన భావన. ఇలా.. ఈ నలుగురు.. నాలుగు ప్రాంతాల్లో వైసీపీకి ఇప్పటి వరకు కొమ్ము కాశారు. కానీ, ఇప్పుడు మాత్రం దూరం అవుతున్నారు. ఇది వైసీపీకి భారీ షాకే అవుతుందని అంటున్నారు పరిశీలకులు.

# పత్తి, మిర్చి కంటే.. ఆ పంట సాగుతో అధిక లాభం : మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : పత్తి, మిర్చి పంటల సాగుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉదయం ఖమ్మం జిల్లా గుర్రాలపాడులో మంత్రి తుమ్మల.పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ ఏడాది వాతావరణం అనుకూలించకపోవడంతో పత్తి దిగుబడి తగ్గిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తిని సాగుచేసినా.. దిగుబడి తగ్గడానికి కారణం అదేనన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. అలాగే రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ, మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి రైతుల్ని మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే.. రైతులకు కూడా మంత్రి తుమ్మల కొన్ని సూచనలు చేశారు. సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన పంటల వైపు కూడా దృష్టి పెట్టాలన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభాలొస్తాయని మంత్రి తెలిపారు.

**ఎనుమాములలో మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ఎనుమాముల మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,521 పలికింది. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.

# కోర్టునే మోసం చేయాలనుకున్నాడు.. కట్‌చేస్తే.. జడ్జి గుర్తుపట్టడంతో ముచ్చెమటలు.. చివరకు..



అమరావతి : అది అమరావతి రాజధానిలోని ఉద్దండ్రాయిని పాలెం గ్రామం.. 2020 డిసెంబర్‌లో గ్రామంలోని అప్పటి ఎంపి నందిగాం సురేష్ సోదరుడు వెంకట్ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు.వెంకట్ ఫిర్యాదుతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మొత్తం 21 మందిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడమే కాకుండా విచారణ పూర్తి చేసి అప్పటి డిఎస్పీ పోతురాజు ఛార్జి షీట్ కూడా వేశారు. అప్పటి నుండి కేసు గుంటూరు ప్రత్యేక స్థానంలో విచారణ జరుగుతుంది. అయితే కేసులో ముఖ్యమైన నిందితుల్లో ఒకరు జొన్నలగడ్డ వెంకటేశ్వరావు అలియాస్ బాబు.. గతంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే ఈ మధ్య కాలంలో ఆయన అమెరికా వెళ్లాల్సి వచ్చింది. అతనిపై కేసు ఉండటంతో కోర్టు అనుమతితోనే వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఇదంతా ఎందుకు అనుకొని ఆయన ఎటువంటి అనుమతి లేకుండానే అమెరికా వెళ్లారు. ఆయన అక్కడ ఉన్న సమయంలోనే కోర్టులో కేసును విచారణకు వచ్చింది. విచారణకు నిందితులు హాజరు కావాల్సి ఉంది. మొత్తం 21 మంది ఉండటంతో వెంకటేశ్వరావు తన స్థానంలో మరొకరిని కోర్టు విచారణకు పంపించారు. అయితే ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కొంతమంది జడ్జికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు గురించి పసిగట్ట లేకపోవడంతో నిన్న యధావిధిగా కేసు విచారణకు వెంకటేశ్వరావు స్థానంలో కోర్టులో కోడె సునీల్ హాజరయ్యాడు.అయితే, ఈ సమాచారం ముందస్తుగా అందుకున్న ప్రత్యేక న్యాయస్తానం జడ్జి శరత్ బాబు నిందితుల్లో సునీల్ ఉండటాన్ని గమనించి ప్రశ్నించడం జరిగింది. నిందితుల్లో అతని పేరు లేకపోయిన ఎందుకు కోర్టు వచ్చావంటూ జడ్జి ప్రశ్నించడంతో సునీల్ కంగారు పడ్డాడు. ఈ క్రమంలోనే.. వెంకటేశ్వరావు స్థానంలో తాను కోర్టుకు హాజరైనట్లు సునీల్ చెప్పాడు. వెంటనే జడ్జి ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేయాలంటూ స్థానిక పోలీసులను ఆదేశించారు. అప్పటికప్పుడు కేసు నమోదు చేసి సునీల్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ ప్రారంభించారు.నిందితుడు స్థానంలో మరొకరు హాజరవ్వడం నేరమని అటు న్యాయస్థానం, ఇటు పోలీసులు పేర్కొంటున్నారు. కాగా.. ఇలా నిందితుడు స్థానంలో మరొకరు హాజరవ్వడం కలకలం రేపింది.

# 'నువ్వు మాకు రాజు కాదు'.. ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బ్రిటన్ రాజుకు షాక్..!



న్యూఢిల్లీ : బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో షాక్ ఎదురైంది. ఆ దేశానికి అధికారికంగా పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.ఆయన మాట్లాడటం పూర్తయిన వెంటనే స్థానిక ఆదివాసీ సెనేటర్ లిడియా థోర్ప్ రాచరికానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. "మా భూమిని తిరిగి ఇచ్చేయండి. మా నుంచి దోచుకొన్నవి మొత్తం వాపస్ ఇవ్వండి. ఇది మీ భూమి కాదు.. మీరు మా రాజూ కాదు. ఆస్ట్రేలియా ఆదివాసీలపై ఐరోపా వలసదారులు నరమేధానికి పాల్పడ్డారు" అని ఆమె దాదాపు నిమిషం పాటు పెద్దపెద్దగా కేకలు వేశారు. వలస విధానాన్ని థోర్ప్ ఎప్పుడూ వ్యతిరేకిస్తారని పేరుంది.2022లో థోర్ప్ ప్రమాణ స్వీకార సమయంలో కూడా వలస రాజ్యపాలకురాలంటూ క్వీన్ ఎలిజిబెత్-2ను అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నాటి ఛాంబర్ ప్రెసిడెంట్ సు లిన్స్ ఆమెను ఉద్దేశించి "సెనేటర్ థోర్ప్.. మీరు ప్రమాణస్వీకారం కార్డులో ప్రచురించిన అంశాన్ని మాత్రమే చదవాలి" అని సరిచేశారు.ఆస్ట్రేలియా రాణి హోదా నుంచి క్వీన్ ఎలిజిబెత్-2ను తప్పించి.. పార్లమెంట్ సభ్యులు ఎన్నుకొన్నవారిని నియమించేలా 1999లో ఓటింగ్ జరిగింది. నాడు స్వల్ప మెజార్టీతో ఈ తీర్మానం వీగిపోయింది. మరోవైపు దేశంలో ఆదివాసీ కన్సల్టేటివ్ అసెంబ్లీ ఏర్పాటుకు తీర్మానాన్ని కూడా 2023లో పార్లమెంట్ భారీ మెజార్టీతో తిరస్కరించింది.ఆస్ట్రేలియా దాదాపు 100 ఏళ్లకు పైగా బ్రిటన్ వలస రాజ్యంగా ఉంది. ఈ సమయంలో వేలమంది ఆదివాసీ ఆస్ట్రేలియన్లు హత్యలకు గురయ్యారు. ఆ తర్వాత 1901లో ఆ దేశం అప్రకటిత స్వాతంత్ర్యం సాధించింది. కానీ, పూర్తిస్థాయి రిపబ్లిక్‌గా ఏర్పడలేదు. ప్రస్తుతం దానికి కింగ్‌ఛార్లెస్-2 రాజుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ఆస్ట్రేలియా, సమవో దేశాల్లో తొమ్మిది రోజుల పర్యటన మొదలుపెట్టారు.

# ఇండియా ఎంత పురాతనమైన దేశమో తెలుసా..?



అమరావతి : ఈ విశ్వంలో భూగ్రహం ఎంతో ప్రత్యేకమైనది. 4.54 బిలియన్ సంవత్సరాల క్రితం ఇది ఉద్భవించగా,దీనిపై శతకోటి జీవరాశులు మనుగడ సాగిస్తున్నాయి. భూమిపై మొత్తం 195 దేశాలు ఉన్నాయి.అయితే భూమిపై అత్యంత పురాతనమైన దేశం ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పురాతనమైన దేశాన్ని కచ్చితత్వంతో గుర్తించడం కష్టం. అందుకు సరైన సాక్ష్యాధా రాలు లేవు. అయితే చారిత్రక ఆనవాళ్లు, రికార్డులు, పురాతన నాగరికతల ఆధారంగా పురాతన దేశాలలో కొన్నింటిని శాస్త్రవేత్తలు గుర్తించారు. వాటిలో ముందగా ఇరాన్ ఉంది. క్రీస్తుపూర్వం 3200లో సైరస్ II స్థాపించిన ఇరాన్‌కి ప్రస్తుతం టెహ్రాన్ రాజధానిగా ఉంది. ఇది ప్రపంచంలోని పురాతన దేశాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇరాన్‌ను 20వ శతాబ్దం మధ్యకాలం వరకు పర్షియా అని పిలిచేవారు. ఇరాన్‌కు పురాతన ప్రధాన నాగరికతలలో ఒకటిగా గొప్ప చరిత్ర ఉంది.ఇక రెండో ప్రాచీన దేశంగా ఈజిప్ట్ నిలిచింది. క్రీస్తుపూర్వం 3100లో రాజు నార్మెర్ మెనెస్ స్థాపించిన ఈజిప్ట్ రాజధాని మొదట మెంఫిస్ కాగా ఇప్పుడు కైరో అయింది. అధికారికంగా 'అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్' అని పిలిచే ఈ దేశానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. సంవత్సరాలుగా, ఈజిప్టు రోమన్లు, గ్రీకులు నూబియన్లతో సహా వివిధ నాగరికతలతో ఈ దేశం ఏర్పడింది. ఆ తర్వాత క్రీస్తుపూర్వం 2879లో హంగ్ వూంగ్ స్థాపించిన వియత్నాం ఒక పురాతన దేశం. దీని రాజధాని హనోయి. వ్యవసాయం ఉద్భవించిన మొదటి సంఘాలలో ఇది కూడా ఒకటి. క్రీస్తుపూర్వం 2492లో ది మెడీస్ స్థాపించిన అర్మేనియా సైతం ఓల్డెస్ట్ కంట్రీస్‌లో ఒకటిగా నిలుస్తోంది. యెరెవాన్ దాని రాజధానిగా కొనసాగుతోంది. క్రీస్తు శకం 301లో క్రైస్తవ మతాన్ని తమ రాష్ట్ర మతంగా స్వీకరించిన వారిలో ఆర్మేనియన్లు మొదటివారు.ఇక నార్త్ కొరియా క్రీస్తుపూర్వం 2333లో కింగ్ జుమోంగ్ స్థాపించిన గొప్ప చరిత్ర కలిగిన దేశం. కొరియా రాజధాని నగరాలు కాలానుగుణంగా మారాయి, వీటిలో జోల్బన్, గుంగ్నే, ప్యోంగ్యాంగ్ ఉన్నాయి. నేడు కొరియా ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలుగా ముక్కలైంది. ఈ దేశం సమిష్టిగా సుమారు 5,000 సంవత్సరాల చరిత్రను కలిగి ఉంది. క్రీస్తుపూర్వం 2070లో యు ది గ్రేట్ స్థాపించిన చైనా ప్రపంచంలోని పురాతన దేశాలలో ఒకటిగా చెప్పవచ్చు. దీని రాజధాని కీ.పూ 221లో జియాన్‌గా, తరువాత బీజింగ్‌గా మారింది. ప్రారంభ చైనీస్ నాగరి కత క్రీస్తుపూర్వం 1700 నుంచి 1046 వరకు షాంగ్ రాజవంశం సమయంలో ఉత్తర మధ్య చైనాలో కొనసాగింది. దాని సుదీర్ఘ చరిత్రలో, చైనా సంస్కృతి, ఆవిష్కరణ, నాగరికతకు కేంద్రంగా ఉంది. మనదేశానికి ఐదువేల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. అందుకే భారత్‌ను పురాతన దేశాల్లో ఒకటిగా గుర్తించారు. ప్రాచీన సింధు, హరప్పా నాగరికతలు మనదేశంలో కొన్ని వేల సంత్సరాల కిందట విరాజిల్లాయి. పురావస్తు శాఖ తవ్వకాల్లో ఇవి బయట పడ్డాయి. ఆ తరువాత భారతదేశాన్ని మౌర్యులు, గుప్తులు, మొఘల్ వంటి అనేక రాజవంశాలు పాలించాయి. దీంతో భిన్న మతాలు, జాతులు, సంస్కృతి సంప్రదాయాల సమ్మేళనంగా భారత్ నిలిచింది. ఇక జార్జియా 1300 బీసీఈ పురాతనమైన దేశంగా పరిగణిం చబడింది . సుమారు 1.8 మిలియన్ సంవత్సరాల చరిత్ర ఉన్న దేశం.. జార్జియాలో మానవ ఆక్రమణకు సంబంధించిన పురాతన సాక్ష్యం ద్మనిసి హోమినిన్స్. ఆ తర్వాత ఇజ్రాయెల్ %-% 1300 బీసీఈ పురాతన ఈజిప్ట్‌లోని మార్నెప్టా స్టెల్, ఇది సుమా రుగా 1200 బీసీఈ నాటిది.పదో స్థానంలో సూడాన్ నిలిచింది. సూడాన్ - 1070 బీసీఈ యుగానికి చెందినది. మెసోలి థిక్ యుగం అంటే సుడాన్ ప్రాంతంలోని మొదటి నివాసులు ఖార్టూమ్ పరిసరాల్లో నివసించారు. ఇది సుమారు 30,000 నుండి 20,000 బీసీఈకి చెందినది.

# ఏపీలో కొత్తగా నాలుగు లేన్ల హైవే.. ఆ రూట్లోనే.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం బాగా అందుతోంది. నిధుల కేటాయింపు దగ్గర నుంచి కొత్త ప్రాజెక్టుల వరకూ అన్నింటిలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం దక్కుతోంది.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. విశాఖపట్నం- అరకు మార్గంలో నాలుగు లైన్ల రహదారికి కేంద్రం పచ్చజెండా ఊపింది. విశాఖ- అరకు రూట్లో పెందుర్తి - బౌడరా మధ్య ఎన్‌హెచ్-516బి విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. పెందుర్తి నుంచి కొత్తవలస, శృంగవరపుకోట మీదుగా బౌడరా వరకూ ఈ రోడ్డు ఉంది. అయితే ఈ రోడ్డును నాలుగు లైన్లకు విస్తరించాలని గతంలోనే ప్రతిపాదనలు వెళ్లాయి. భారతమాల పరియోజన కింద అనుమతులు కూడా మంజూరయ్యాయి. అయితే టెండరు ప్రక్రియ నిలిచిపోయింది.

# పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త.. వారికి ఎడిషనల్ బెనిఫిట్స్..!



అమరావతి : ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయిన తర్వాత, వారికి పెన్షన్ లభిస్తుంది. ఈ నిధులతో వారు మలి వయసులో అవసరాలు తీర్చుకోగలరు. అయితే వయసు పెరిగే కొద్దీ అవసరాలు, వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటాయి.దీనికి తగ్గట్లు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పెన్షన్ అమౌంట్ కూడా పెంచుతుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 80 ఏళ్లు నిండిన పెన్షనర్లకు అదనపు పెన్షన్ అందించేందుకు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021 (పెన్షన్) ప్రకారం వచ్చే పెన్షన్లకు కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఈ రూల్స్ 2022 ఆగస్టు, 1 నుంచి అమలులోకి వచ్చాయి.ఇప్పుడు కొత్త నియమాల ప్రకారం, పెన్షనర్లు తమ వయసును బట్టి అదనపు పెన్షన్ అందుకుంటారు. వయసు పెరిగే కొద్దీ, పెన్షన్ కూడా పెరుగుతుంది. 80-85 ఏళ్ల మధ్య వయసున్న వారికి తమ బేసిక్ పెన్షన్‌లో 20% అదనపు పెన్షన్ లభిస్తుంది. 85-90 ఏళ్ల వయసున్న వారు తమ బేసిక్ పెన్షన్‌లో 30%, 90-95 ఏళ్ల వారికి 40%, 95-100 ఏళ్ల వారికి తమ బేసిక్ పెన్షన్‌లో 50% ఎక్స్‌ట్రా పెన్షన్ లభిస్తుంది.

**వారికి డబుల్ పెన్షన్**

100 సంవత్సరాలు నిండిన ప్రతి పెన్షనర్‌కు ప్రస్తుత పెన్షన్ మొత్తానికి సమానమైన మొత్తాన్ని అదనంగా ఇస్తారు. అంటే, వారి పెన్షన్ మొత్తం రెట్టింపు అవుతుంది. అక్టోబర్ 18న రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ఎడిషనల్ పెన్షన్లు మంజూరు చేయడానికి షరతులతో కూడిన ఆఫీస్ మెమోరాండం రిలీజ్ అయింది. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ మంత్రిత్వ శాఖ దీన్ని జారీ చేసింది.

**ఎప్పుడు ప్రారంభమవుతుంది?**

పెన్షనర్లు కొత్త వయసు వర్గంలోకి ప్రవేశించిన నెలలో మొదటి తేదీ నుంచి వారికి ఎడిషనల్ పెన్షన్ లభిస్తుంది. అంటే, వారి వయసు పెరిగి కొత్త వయసు వర్గంలోకి వచ్చిన నెలలోనే వారికి అదనపు పెన్షన్ లెక్కించి ఇస్తారు. ఒక పెన్షనర్‌కు ఆగస్టు 20న 80 ఏళ్లు నిండితే, వారికి ఆగస్టు 1 నుంచే అదనంగా 20% పెన్షన్ లభిస్తుంది. అదేవిధంగా, ఒక పెన్షనర్‌కు ఆగస్టు 1న 85 ఏళ్లు నిండినట్లయితే, వారికి ఆగస్టు 1 నుంచే 30% అదనపు పెన్షన్ అందుతుంది.

**వరుసగా రెండో గుడ్‌న్యూస్**

రిటైర్డ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు వచ్చే పెన్షన్‌ను సరిగ్గా ఇవ్వాలని ప్రభుత్వం అన్ని శాఖలు, మంత్రిత్వ శాఖలు, బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. మన దేశంలోని ఏ ప్రభుత్వ శాఖలో పనిచేసి రిటైర్ అయినా, ఏ బ్యాంకు ద్వారా పెన్షన్ తీసుకున్నా, అందరికీ ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు DA 3% పెంచినట్లు కేంద్ర మంత్రివర్గం అక్టోబర్ 16న ప్రకటించింది. మళ్లీ రెండు రోజుల్లోనే కేంద్రం మరొకసారి వీరికి గుడ్ న్యూస్ చెప్పిందని చెప్పుకోవచ్చు.

# తిరుమల కొండపై చక్కర్లు కొట్టిన హెలికాప్టర్: అధికారుల ఆరా



అమరావతి : తిరుమల కొండపై సోమవారం ఉదయం హెలికాప్టర్ వెళ్లడం కలకలం రేపుతోంది. శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాలను నో ఫ్లైజోన్ గా ప్రకటించారు. కానీ తరచుగా తిరుమల కొండ మీదుగా విమానాలు, హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్నాయి.ఈ హెలికాప్టర్ ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుందనే విషయాలపై టీటీడీ అధికారులు ఆరా తీస్తున్నారు. నో ఫ్లై జోన్ గా ఉన్న తిరుమల కొండపై హెలికాప్టర్ ఎలా వెళ్లిందనే విషయమై అధికారులు ఏవియేషన్ అధికారులతో మాట్లాడుతున్నారు. ఆగమశాస్త్ర నిబంధనల మేరకు తిరుమల కొండపై నుంచిహెలికాప్టర్ వెళ్లకూడదు.2023 ఏప్రిల్ 25న తిరుమల కొండపై విమానం చక్కర్లు కొట్టింది. ఈ విమానం గురించి టీటీడీ అధికారులు ఆరా తీశారు. ఈ విమానం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానంగా అధికారులు చెప్పారు.

# తలలు పట్టుకుంటున్న పత్తి రైతులు.. ఎందుకో తెలుసా?



హైదరాబాద్ : కరీంనగర్ జిల్లా జమ్మికుంట కాటన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు గత వారం నుండి కొత్త పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే..ఇప్పుడు..ఇప్పుడే పత్తి మార్కెట్‌లోకి వస్తుంది.అయితే..పత్తికి కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.. క్వింటల్‌కు రూ.7521 ప్రభుత్వం ప్రకటించింది.అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత పేరుతో 7 వేల లోపే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. అయితే గత సంవత్సరంతో పోలిస్తే పత్తి ధరలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. కూలి రేట్లు పురుగుమందుల ధరలు ఎరువుల ధరలు అధికంగా పెరిగిపోయాయి. అంతేకాకుండా ప్రతికూల వాతావరణంతో దిగుబడి తగ్గింది. మద్దతు ధర రూ.8 వేల నుంచి 9వేల వరకు ఉండే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. అయితే మార్కెట్లో ఇప్పటికీ సీసీఐ కొనుగోలు ప్రారంభించలేదు. టెండర్లు పూర్తి అయ్యాయని 10 కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు వారం రోజుల్లో ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రైవేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరతో పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. మెజారిటీ మార్కెట్లలో ఇంకా పత్తి కొనుగోలు చేయలేదు. పత్తి ధర తగ్గడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# హైదరాబాద్-వరంగల్ మధ్య ఎలక్ట్రిక్ బస్సులు



హైదరాబాద్: రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా విస్తరిస్తున్న వరంగల్‌కు భారీగా ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించారు.త్వరలో ఇవి రాకపోకలు సాగించనుండగా, దశలవారీగా మొత్తం 82 ఎలక్ట్రిక్ బస్సులను వరంగల్-హైదరాబాద్ మధ్య నడపనున్నారు. ఇందులో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ (18), డీలక్స్ (14), సెమీ డీలక్స్ (21), ఎక్స్‌ప్రెస్ (29) కేటగిరీ బస్సులు న్నాయి.ఢిల్లీకి చెందిన జేబీఎం సంస్థ గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో ఈ బస్సులను నిర్వహిస్తుంది. తెలంగాణలో తొలిసారి ఒలెక్ట్రా కంపెనీ బ్యాటరీ బస్సులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ సంస్థ రెండు పర్యాయాలు బస్సులను సరఫరా చేసి నిర్వహిస్తోంది. మూడో ప్రయత్నంలో ఢిల్లీకి చెందిన జేబీఎం సంస్థ టెండర్ దక్కించుకుంది.ఇటీవలే కొన్ని బస్సులను కరీంనగర్, నిజామాబాద్ నుంచి ప్రారంభించింది. కానీ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత జనా భా, విస్తీర్ణం పరంగా పెద్ద పట్టణమైన వరంగల్‌కు ఎక్కువ బస్సులు కేటాయించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ మేరకు 82 బస్సు లు కేటాయించారు. వీటిని వరంగల్-2 డిపో ఆధ్వర్యంలో నడుపుతారు.

**సింహభాగం బస్సులు హైదరాబాద్‌కే..**

హైదరాబాద్-వరంగల్ మధ్య బస్సులు ఎక్కువగా ఉంటాయి. నిత్యం రెండు ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉంటుండటంతో ఎక్కువ సర్వీసులు తిప్పుతారు. ఈ నేపథ్యంలోనే రెండు ప్రాంతాల మధ్య అదనంగా కొత్త బస్సులను తిప్పాలని సంస్థ నిర్ణయించింది. జేబీఎం సరఫరా చేసేవరకు కేవలం హైదరాబాద్‌లో మాత్రమే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతున్నారు.కాగా తొలిసారి హైదరాబాద్ వెలుపల (హైదరాబాద్-విజయవాడ కాకుండా) ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఇక వరంగల్‌కు సరఫరా చేసే ఎలక్ట్రిక్ బస్సుల్లో మూడొంతులు హైదరాబాద్ రూట్‌లోనే తిప్పనున్నారు. వరంగల్-2 డిపోలో సిద్ధం చేసిన సెంటర్‌లో బ్యాటరీ చార్జ్ చేసి పంపిన తర్వాత, తిరుగు ప్రయాణం కోసం మళ్లీ చార్జ్ చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లో చార్జింగ్ పాయింట్లు ఉన్నందున హైదరాబాద్‌కే ఎక్కువ బస్సులు తిప్పనున్నారు.కరీంనగర్, నిజామాబాద్‌ల్లో ఇప్పటికే చార్జింగ్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. దీంతో కొన్ని బస్సులను వరంగల్ నుంచి ఆ రెండు నగరాలకు కూడా నడపాలని నిర్ణయించారు. హైదరాబాద్‌కు ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పనున్నందున.. ప్రస్తుతం హైదరాబాద్-వరంగల్ మధ్య నడుస్తున్న డీజిల్ బస్సుల్లో కొన్నింటిని తప్పించి వరంగల్ నుంచి ఇతర ప్రాంతాల మధ్య నడపనున్నారు.

# ఏపీ వాలంటీర్ల కేసులో బిగ్ ట్విస్ట్- వెనక్కి తగ్గిన పవన్..!

అమరావతి : ఏపీ వాలంటీర్లకూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూ గతంలో నెలకున్న ఓ వివాదం మరికొంతకాలం కొనసాగేలా ఉంది. విపక్షంలో ఉండగా వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో పవన్ కళ్యాణ్ పై గుంటూరు కోర్టులో నమోదైన పరువునష్టం దావా కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను ఆయన వెనక్కి తీసుకున్నారు. గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏలూరులో వారాహి యాత్రలో భాగంగా వాలంటీర్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 30 వేల మంది అమ్మాయిల అదృశ్యానికి వారే కారణమని ఆరోపించారు. వాలంటీర్లు సేకరిస్తున్న వివరాలు కొన్ని అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్తోందని, అది అంతిమంగా మహిళల మిస్సింగ్ లకు కారణమవుతోందన్నారు. దీనిపై అప్పట్లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు కోర్టులో పరువునష్టం పిటిషన్ దాఖలు చేయించింది. వాలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలపై నమోదైన పరువు నష్టం కేసులో గుంటూరు కోర్టులో విచారణ కూడా ప్రారంభమైంది.

# సిద్ధంగా ఉండండి - సీఎం రేవంత్ కీలక ప్రకటన..!



హైదరాబాద్ : విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం రేవంత్ నివాళులు అర్పించారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని, పండుగల నిర్వహణలో శాంతిభద్రతలను కాపాడడంలో అలసత్వం వద్దని సూచించారు. సైబర్ క్రైం ఛేదనలో తెలంగాణ విధానాన్ని కేంద్రం కూడా మెచ్చుకుందని గుర్తు చేశారు. శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. రాష్ట్రంలో క్రైం రేటును నియంత్రించేందుకు ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటోందని రేవంత్ వివరించారు. గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీజీ న్యాబ్ ఏర్పాటు చేసామని గుర్తు చేసారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్పూర్తిదాయకమని రేవంత్ ప్రశంసించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. పంజాబ్ రాష్టంలో డ్రగ్స్ వినియోగం పెరిగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా కంట్రోల్ చేసేందుకు టీజీఎన్ఏబీను ఏర్పాటు చేశామని గుర్తు చేసారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇదే సమయంలో రేవంత్ ప్రార్ధనా మందిరాల పైన దాడులు చేస్తున్న వారిని హెచ్చరించారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని రేవంత్ ఆదేశించారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు.

# వారిపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన అల్లు అర్జున్




అమరావతి : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తలుపు తట్టారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నంద్యాలలో తనపై దాఖలైన కేసును కొట్టేయాలంటూ పిటిషన్ వేశారు. దీన్ని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం మంగళవారం విచారించే అవకాశం ఉంది. నంద్యాలలో వైసీపీ తరపున పోటీచేస్తున్న తన స్నేహితుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించేందుకు ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ నంద్యాల వెళ్లారు. ఆ సమయంలో ఊరేగింపు జరగడం, ర్యాలీల్లాంటివి జరిగాయి. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో నంద్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కొట్టేయాలంటూ అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. అల్లు అర్జున్ నంద్యాల వెళ్లిన సమయంలోనే మెగా కుటుంబ సభ్యులంతా పిఠాపురం నుంచి పోటీచేస్తున్న పవన్ కల్యాణ్ కు మద్దతుగా అందరూ అక్కడికే వెళ్లారు. బన్నీ తండ్రి అల్లు అరవింద్ కూడా పిఠాపురంలోనే ప్రచారం నిర్వహించారు. అల్లు అర్జున్ మాత్రం ట్వీట్ తో సరిపెట్టారు. మీ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకుంటున్నా నన్నారు. పవన్ విజయం సాధించిన తర్వాత కూడా అంతే.. కేవలం ట్వీట్ తో మమ అనిపించారు. అప్పటికే మెగా కుటుంబ సభ్యులతో అల్లు అర్జున్ కు ఉన్న విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. పవన్ కల్యాణ్ అభిమానులు తీవ్రస్థాయిలో బన్నీపై విరుచుకుపడ్డారు. దీంతో ఆగస్టు 15న విడుదల కావాల్సిన పుష్ప2 సినిమాను నిర్మాతలు వాయిదా వేసుకున్నారు. గతంలో కూడా పవన్ అభిమానులతో, మెగా అభిమానులతో గొడవలు రేకెత్తినప్పుడు విడుదల చేసిన 'నాపేరు సూర్య నా ఇల్లు ఇండియా' సినిమా కూడా అట్టర్ ఫ్లాపైంది. దీనికి కారణం మెగా అభిమానులు ఈ సినిమాను బాయ్ కాట్ చేయడమే. భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న పుష్ప2ను కూడా అలాగే బాయ్ కాట్ చేస్తే భారీ నష్టం తథ్యమని భావించిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈలోగా దర్శకుడు సుకుమార్ తీసిన సన్నివేశాలు సరిగా రాలేదనే ఉద్దేశంతో మళ్లీ మళ్లీ తీస్తున్నారు. ఇంతవరకు ప్రత్యేక గీతంలో నర్తించే హీరోయిన్ ను ఎంపిక చేయలేదు. డిసెంబరు ఆరోతేదీన పుష్ప2 విడుదల కాబోతోంది.

# జార్ఖండ్‌లో కాషాయ రెపరెపలు ఖాయమేనా ? కలిసొస్తున్న అంశాలివే..!




న్యూఢిల్లీ : జార్ఖండ్ అసెంబ్లీకి వచ్చే నెలలో రెండు దశల్లో ఎన్నికల నిర్వహణకు వీలుగా ఈసీ తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. అధికార ఇండియా కూటమికీ, విపక్ష ఎన్డీయేకూ మధ్య హోరాహోరీ పోరు తప్పదన్న అంచనాలు ఉన్నాయి. అయితే స్థానికంగా మారుతున్న రాజకీయ పరిణామాల్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే బీజేపీకి గెలుపు అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఒక వేళ గెలిస్తే దానికి కారణమయ్యే అంశాలను ఓసారి పరిశీలిద్దాం..

**మోడీ జనాకర్షణ**

గత లోక్ సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే కూటమి గెలుపు తర్వాత ప్రధాని మోడీ జనాకర్షణ ఏ స్థాయిలో ఉందో మరోసారి తేలింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అక్కడి స్థానిక పరిస్థితుల్ని సైతం తారుమారు చేసే స్థాయిలో మోడీ జనాకర్షణ ఉందని పలు ఎన్నికలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో మోడీ జనాకర్షణ ప్రభావం జార్ఖండ్ ఎన్నికల్లోనూ బాగా ఉండబోతున్నట్లు స్థానికంగా అందుతున్న నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**బాబూలాల్ మరాండీ రిటర్న్**

2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేవీఎం(పీ) పేరుతో వేరు కుంపటి పెట్టుకున్న బాబూలాల్ మరాండీ బీజేపీని గట్టిగానే దెబ్బతీశారు. ఆయన పార్టీ గెలిచినవి మూడే సీట్లు అయినా రెండు సీట్లలో బీజేపీని దెబ్బతీసింది. ఇప్పుడు మరాండీ బీజేపీలోకి రీఎంట్రీ ఇచ్చేశారు. ఎస్టీ ప్రభావం ఉన్న సీట్లలో ఈ ప్రభావం కనిపించబోతోంది. అలాగే గతంలో వేరు కుంపటి పెట్టుకున్న ఏజేఎస్యూ పార్టీ నేత సుధేష్ మహతో కూడా ఎన్డీయేలోకి రీఎంట్రీ ఇవ్వడం కలిసి రానుంది.

**చంపై సోరెన్ చేరిక**

ఒకప్పుడు అధికార జేఎంఎంలో కీలక నేతగా ఉండి సీఎం హేమంత్ సోరెన్ జైలుకెళ్లడంతో ముఖ్యమంత్రి పగ్గాలు కూడా అందుకున్న చంపై సోరెన్ కు గిరిజన వర్గాల్లో బాగా పట్టుంది. హేమంత్ జైలు నుంచి తిరిగి వచ్చాక తిరిగి సీఎం పదవి లాగేసుకోవడంతో జేఎంఎంను వీడి బీజేపీలో చేరిపోయిన చంపై సోరెన్ ఆ కసితో ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపబోతున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ కొల్హాన్ ప్రాంతంలో ఒక్క సీటు కూడా గెల్చుకోకుండా చూడటంలో చంపై సోరెన్ కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు బీజేపీతో ఉండటంతో అక్కడ కాషాయ పార్టీ అవకాశాలు మెరుగుపడ్డాయి.

**ఇండియా కూటమి ప్రతివ్యూహాలు**

బీహార్ సరిహద్దుల్లో ఉన్న బొగ్గు క్షేత్రాల్లో పట్టున్న సీపీఐ-ఎంఎల్, సీపీఐఎం ఇండియా కూటమిలోకి రావడం వారికి కలిసి వస్తోంది. జార్ఖండ్ జనాభాలో 26 శాతం ఎస్టీలు కాగా 4 శాతం క్రైస్తవులున్నారు. జేఎంఎంలో గిరిజన క్రైస్తవుల హవా కొనసాగుతోంది. ఇది మైనార్టీలు, ఎస్టీలు ఇద్దరికీ కంటగింపుగా మారింది. వీరిని సర్నా గిరిజనులుగా పేర్కొంటున్నారు. ఇప్పుడు సర్నా, గిరిజన క్రైస్తవుల మధ్య ఉన్న ఈ విభజనను బిజెపి రాజకీయంగా వాడుకుంటోంది. బిజెపికి మద్దతిచ్చే ఎస్టీలలో అత్యధికులు సర్నా గిరిజనులు. 2024 సార్వత్రిక ఎన్నికలలో, ఇండియా కూటమి సర్నా కోడ్ అమలు, ప్రత్యేక మతంగా గుర్తించాలనే దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేరుస్తామని హామీ ఇవ్వడం ద్వారా వారి మద్దతు పొందింది. దీన్ని బీజేపీ వ్యతిరేకిస్తుండటం వారికి ఇబ్బందిగా మారింది. ఇదొక్కటి మినహాయిస్తే బీజేపీ గెలుపుకు మిగతా సమీకరణాలు అనుకూలిస్తున్నాయి.

# ఏపీకి కేంద్రం కొత్త వరాలు - రూపురేఖలు మార్చేలా..!




అమరావతి : ఏపీలో రైల్వే స్టేషన్ల పైన కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 1397.4 కోట్లతో రాష్ట్రంలోని 53 రైల్వే స్టేషన్లలో ఆధునీకీకరణకు నిర్ణయించింది. ముఖ్యమైన రైల్వేస్టేషన్ల రూపురేఖలు మార్చేలా కేంద్రం కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విమానాశ్రయాల తరహాలోనే ప్రధాన రైల్వే స్టేషన్లను మార్పు చేయాలని డిసైడ్ అయింది. ఇందు కోసం స్టేషన్లను ఎంపిక చేసింది. త్వరలో నే ఈ స్టేషన్లు కొత్త సొబగులతో సిద్దం కానున్నాయి. రైల్వే స్టేషన్లలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు పాటించాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఇందు కోసం స్టేషన్లో మౌలిక వసతులతో పాటుగా రూపు రేఖలు మార్చాలని డిసైడ్ అయింది. అందులో భాగంగా పలు రైల్వేస్టేషన్లను ఆధునీకీకరిస్తోంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కీలక నగరాలు, పట్టణాలు, పుణ్యక్షేత్రాలు కలిగిన రైల్వే స్టేషన్ల కొత్త సొబగుల కోసం నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఏపీలోని 53 స్టేషన్లకు రూ 1397.4 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలోని తిరుపతి స్టేషన్ ను పూర్తిగా విమానాశ్రయం తరహాలో తీర్చి దిద్దేలా ప్రణాళికలు ఖరారు చేసారు. కొత్త స్టేషన్ల ప్రణాళికలను ఇప్పటికే ఆమోదించారు. తిరుపతి స్టేషన్ కోసం రూ 300 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రయాణికుల కోసం విశ్రాంతి గదులు, ఏసీ డార్మెటరీలు కడుతున్నారు. ఆకట్టుకునే విధంగా ఆకృతులను తీర్చిదిద్దుతున్నారు. రూ. 102 కోట్లతో నెల్లూరు రైల్వే స్టేషన్ లోనూ పునరాభివృద్ధి పనులు సాగుతున్నాయి. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను రూ. 214 కోట్ల ఖర్చుతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ప్రయాణికులకు ఆహ్లాదకరంగా ఉండేలా ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, స్థానిక కళలు, సాంస్కృతిక చిహ్నాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంపిక చేసిన స్టేషన్లలో 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' పథకం కింద స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. అనకాపల్లి స్టేషన కోసం రూ. 27.10 కోట్లు, ఎలమంచిలి స్టేషన్ కోసం రూ. 13.13 కోట్లు కేటాయించారు. భీమవరం స్టేషన్‌కు రూ. 22.13 కోట్లు, మంగళగిరి రైల్వే స్టేషన్‌కు రూ. 13.6 కోట్ల ఖర్చుతో సదుపాయాల కల్పనకు నిర్ణయించారు. ఒంగోలుకు రూ. 19.10 కోట్లు, కడప రైల్వే స్టేషన్లలో రూ. 20.35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రేణిగుంట, గూడూరు రైల్వే స్టేషన్లను మరింత అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు ఆమోద దశలో ఉన్నాయి. అంతేకాదు విజయవాడ రైల్వే స్టేషన్‌ను సైతం రూ. 750 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేసారు. ఇవి పూర్తయితే ఇక రైల్వే స్టేషన్లు సైతం విమానాశ్రయాల్లో తరహాలో మారనున్నాయి.

# నా కుమారుడి అరెస్టు అందులో భాగమే-తేల్చేసిన వైసీపీ మాజీ మంత్రి విశ్వరూప్..!



అమరావతి : ఏపీలో వైసీపీ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ ను పోలీసులు తమిళనాడులోని మధురైలో అరెస్టు చేశారు. మధురై ఆలయం సందర్శించి తిరిగి వస్తుండగా ఆయన్ను పోలీసులు ఓ కేసులో అరెస్టు చేసారు. కోనసీమ జిల్లాలో దళిత యువకుల అరెస్టు కేసులో శ్రీకాంత్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల తీరుపై మాజీ మంత్రి విశ్వరూప్ తీవ్రంగా స్పందించారు. పోలీసుల అరెస్టు వెనుక ఏముందో చెప్పేశారు. కావాలనే పోలీసులు తన కుమారుడిని ఈ కేసులో ఇరికించారని మాజీ మంత్రి విశ్వరూప్ తెలిపారు. హత్యకేసుతో తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదన్నారు. మరణించిన వ్యక్తి తమ మనుషుల్లో ఒకడని, పోలీసుల విచారణలో, ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా తన కుమారుడి పేరు లేదన్నారు. అయినా రాజకీయ కక్షతో నిందితులతో తన కొడుకు పేరు చెప్పించి తప్పుడు కేసు పెట్టారని విశ్వరూప్ ఆరోపించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని పినిపె విశ్వరూప్ ఆరోపించారు. కోనసీమలో కక్ష రాజకీయాలకు ఆజ్యం పోస్తోందని విమర్శించారు. చనిపోయిన వ్యక్తి తమ పార్టీ కార్యకర్తల్లో ఒకరని, అయినా తన కుమారుడిపై కక్షసాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టి అరెస్టు చేశారన్నారు. మధురై ఆలయ సందర్శనకు వెళ్లివస్తున్న సమయంలో తన కుమారుడిని అరెస్టుచేశారని ఆయన వెల్లడించారు.

# సాగర్ గేట్లు ఎత్తివేత.. పెరిగిన పర్యాటకుల తాకిడి..



అమరావతి : పై నుంచి వరద పెరగడంతో నాగార్జునసాగర్ నీటి సామర్థ్యం గరిష్ఠస్థాయికి చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలుతున్నారు. ఎగువ నుంచి 2 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు వస్తోంది. అధికారులు ప్రాజెక్ట్ 20 క్రస్ట్ గేట్లు ఎత్తి 2 లక్షల 2 వేల క్యూసెక్కుల నీటిని కింది విడుదల చేస్తున్నారు. అలాగే సాగర్ కుడి కాలువకు 6 వేల క్యూసెక్కులు, ఎడమ కాలువకు 6 వేల క్యూసెక్కుల నీరును వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 28 వేల క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 2 వేలక క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇటు వరద కాలువకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు. ఈ సంవత్సరం కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోయాయి. జూరాల, శ్రీశైలం, పులిచింతల నెల క్రితమే నిండిపోయాయి. నాగార్జునసాగర్ గరిష్ఠ నీటి సామర్థ్యం 885 అడుగులు ఉండగా.. ప్రస్తుతం 884 అడుగుల వరకు నీరు ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పర్యాటకులు భారీగా వస్తున్నారు. ఆదివారం నాగార్జునసాగర్ వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భారీగా పర్యాటకులు వచ్చారు. పారుతున్న నీటిని చూస్తూ ఎంజాయ్ చేశారు. బుద్ధవనం, నాగార్జునకొండ మ్యూజియం, సమ్మక్క సారక్క, ప్రధాన డ్యాం, శివాలయం ఘాట్, పవర్‌హౌస్, అనుపు, కొత్త వంతెన, పాత వంతెన, ప్రధాన గేట్లు, కొత్త బ్రిడ్జి వద్ద పర్యాటకుల రద్దీ కనిపించింది. పర్యాటకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. మరోవైపు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ బస్సులు నడుపుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ కూడా ఎత్తారు. జూరాల ప్రాజెక్టుకు వరద పరవళ్లు తొక్కుతుండటంతో 23 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.949 టీఎంసీల నిల్వ ఉన్నది. కరీంనగర్ జిల్లాలోని లోయర్ మానేర్ డ్యామ్‌కు వరద పెరగడంతో ఆదివారం ఉదయం అధికారులు రెండు గేట్లు ఎత్తారు.

# పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. 26 నుంచి ప్రతి శనివారం ఆధ్యాత్మిక యాత్ర..



అమరావతి : పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం ఓ గుడ్‌న్యూస్ అందించింది. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వన్డే ఆధ్యాత్మిక ప్రయాణ పర్యాటక ప్యాకేజీనీ పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ నెల 26వ తేదీ నుంచి ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించనున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర కేవలం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దర్శనీయ ప్రదేశాలకు మాత్రమే. వారాంతంలో ఉమ్మడి జిల్లాలోని దేవాలయాలు, పంచారామ క్షేత్రాలు సందర్శించేలా ఈ వన్డే టూర్ ప్యాకేజీనీ ఏపీ పర్యాటకశాఖ రూపొందించారు. మొత్తం ఆరు పుణ్యక్షేత్రాల మీదుగా ఈ ఆధ్యాత్మిక యాత్ర కొనసాగనుంది. ఇందులో భాగంగా కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను సందర్శించొచ్చు. ఈ వన్డే టూర్ ప్యాకేజీలో భాగంగా ప్రతి శనివారం ఈ ఆలయాల మీదుగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు.

**సందర్శనీయ ప్రదేశాలు.**

అక్టోబర్ 26 నుంచి ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. అయితే, పర్యాటకుల డిమాండ్‌ను అనుసరించి ఆదివారం కూడా ఈ బస్సులను నడిపే ఆలోచన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి శనివారం రోజు రాజమండ్రిలోని సరస్వతీ ఘాట్ వద్ద నుంచి ఉదయం ఆరు గంటలకు ఈ బస్సులు ప్రారంభమవుతాయి. మొదటగా కోరుకొండలోని లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సందర్శనం ఉంటుంది. ఆ తర్వాత అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం, అనంతరంపాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయ సందర్శనకు తీసుకెళ్తారు. అక్కడినుండి పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయ సందర్శన ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం భోజనం తర్వాత ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయ సందర్శనకు తీసుకువెళ్తారు.

**వన్డే టూర్ ధరలు..**

ఆ తర్వాత కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు. అక్కడి నుండి రాత్రి ఏడు గంటలకు రాజమండ్రిలోని పుష్కర ఘాట్ వద్దకు వెళ్తారు. అక్కడే గోదావరి జలహారతి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తారు. ఈ కార్యక్రమం పూర్తైన వెంటనే రాత్రి ఏడున్నరకు రాజమండ్రిలోని ఏపీటీడీసీ కార్యాలయం దగ్గరికి పర్యాటకులు చేరుకుంటారు. దీంతో ఈ వన్డే టూర్ ముగుస్తోంది. ఈ టూర్ ప్యాకేజీ ధరలు ఇలా ఉన్నాయి. చిన్నారులకు రూ. 800 చెల్లించాల్సి ఉంటుంది. పెద్దలకు రూ. 1000 చొప్పున చెల్లించాలి. బస్సులో మొత్తం 18 మంది ప్రయాణించేందుకు వీలుగా ఉంటుంది.

# 'Happiness is coming to Kuno': Cheetah set to give birth

According to officials, 12 cheetah cubs have so far been born on Indian soil over the last two years at KNP.A cheetah is pregnant at Kuno National Park in Madhya Pradesh, Chief Minister Mohan Yadav said in a post on social media Sunday. "Happiness is coming to Kuno. A female cheetah is soon going to give birth to new cubs in the Kuno National Park of Madhya Pradesh, the 'Cheetah State' of the country," Yadav posted on X.In a departure from previous practice where such information was shared by the central government, this time, it was CM Yadav who broke the news. "This news is a symbol of a big achievement of the Cheetah Project. This project, started under the leadership of Prime Minister Narendra Modi ji, is proving to be a continuous improvement in the ecological balance," he said.Kuno currently houses 24 cheetahs, including 12 cubs. Brought from South Africa, Veera, who is nearly five years old, is most likely to be the cheetah in question, an official said.In April this year, Veera was rescued after roaming in the Jaura, Pahargarh, and Kailaras areas of Morena. During her time outside, she hunted a Nilgai and preyed on a handful of goats.According to officials, 12 cheetah cubs have so far been born on Indian soil over the last two years at KNP. The project has also seen setbacks with eight adult cheetahs and five cubs dying during the same period.All surviving cheetahs are currently in enclosures. "The cheetahs will be released back into the wild in a phased manner starting October end," officials said recently.The Agni-Vayu coalition will be released first in the Palpur East range, while the Prabhash-Pavak coalition will be released in a different area, officials said.



# India's fastest train nears launch, top speed to be..., route is...

Indian Railways, with its impressive 115,000 kilometers of track, boasts the largest railway network in Asia and secures the title of second largest in the world, all administered by one central authority.The first passenger train services of India started way back in 1853. Covering a stretch of 33 km from Mumbai to Thane, the train carried 400 passengers. Interestingly, this day was also declared a public holiday.While Howrah-Amritsar Mail is said to be the slowest train of India, the Vande Bharat Express train is currently the fastest running train in the country with the highest speed of 130 km/hr for commercial services.

**Update on Indian Railways**

Here is a piece of good news that has the capacity to change the stature of Indian Railways forever. Indian Railways is planning to launch a train inspired by Japan's Shinkansen E5 train. The high-speed train is likely to be 320 kilometers per hour. However, the commercial operating speed of the train will be kept at 250 kilometers per hour only. The new train will be India's indigenous bullet train and its entire manufacturing will be done in India itself, which is likely to start by the end of the year.

**First trial run of Mumbai-Ahmedabad track**

The first trial run of the train is scheduled on the Mumbai-Ahmedabad track. This is set to be India's very own locally made bullet train, with all production processes happening right here in India. It's anticipated to start functioning by the year's end.As per reports, the blueprint for the India's fastest trains which is almost ready and the final details of the train are expected to be released by the Indian Railways very soon.According to the information received from the senior officials of Indian Railways, after the construction of this train starts, it may take about 2 years for it to become operational. That is, if its construction starts at the end of 2024, then the train may start operating by around 2027. However, complete information has not been revealed about when the operation will start by 2027 and the construction of the train will be completed. All updates on the new bullet train will be shared here at India.com.



# Congress leader on Chief Justice's Ayodhya dispute remarks: Had he prayed for...



A day after Chief Justice of India DY Chandrachud said that heturned to God for a solution to the Ayodhya dispute, Congress leader Udit Raj on Monday took a dig at the former, saying several other issues would also have been resolved had the Chief Justice prayed for it, securing justice for the common man.Raj, former MP and national chairman of Unorganised Workers and Employees Congress, tweeted, "Chief Justice Chandrachud ji said that he had prayed to God for the solution of the Ayodhya issue. If he had prayed for some other issues, they would have also been resolved like a common man could get justice from the High Court and Supreme Court without money".In that case, the Congress leader said, "Misuse of ED, CBI and IT would have stopped".Speaking at an event in Pune on Sunday, Justice Chandrachud mentioned that he had prayed for a solution to the Ram Janmabhoomi-Babri Masjid dispute before pronouncing the verdict. He was part of the five-judge Supreme Court bench led by then Chief Justice Ranjan Gogoi, which delivered the verdict on November 9, 2019, bringing an end to the nearly 70-year-old legal battle.The Chief Justice said, "I sat before the deity and told Him that He needs to find a solution. ... Believe me, if you have faith, God will always find a way". Justice Chandrachud also noted that the Supreme Court judges "very often" have cases to adjudicate but don't arrive at a solution, and something similar happened during the Ram Janmabhoomi-Babri Masjid dispute, for which he eventually turned to God for a solution.The Ram Janmabhoomi-Babri Masjid dispute centred on whether the 16th-century Mughal mosque was built after demolishing a temple at the site, which is claimed to be the birthplace of Lord Ram. The Supreme Court allowed the construction of a Ram temple in Ayodhya while designating an alternative five-acre plot for the mosque.

# Andhra CM Chandrababu Naidu brings new population policy, only those with more than 2 children will be able to ...



In a surprising move, Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu has expressed concern about the growing ageing population in the country and has brought a new population policy to control the same.Moreover, CM Naidu has also urged families in the southern states to have more children."The government is planning to bring a law to make only those with more than two children eligible to contest local body elections," Naidu announced.In his address, the Head of State, the Chief Minister, shared his plans to bring about new legislation encouraging bigger families. He revealed, "Our government's objective is to put a law in place to ensure only those who have more than two offspring are eligible to participate in local body elections," as stated by Naidu."Although we have a demographic advantage till 2047, signs of ageing problem have started appearing in South India. Many countries like Japan, China and some European countries are grappling with this issue, where a large part of the population is elderly. We are thinking of providing incentives to families with more children, encouraging couples to have more children," Naidu added after launching the policy.

**New Population policy: Logic from CM Naidu**

CM Naidu also said that, in many villages in Andhra Pradesh and across the country, younger generation has moved to cities and only elderly people are left. Naidu has observed a noteworthy drop in southern states' fertility rate to 1.6, distinctly lower than the country's average rate of 2.1. CM Naidu circled a word of caution around the hypothetical situation of the trend persisting. By 2047, we might be facing serious complications thanks to an elderly-heavy populace, which would be a far cry from the ideal situation, he said."Having more children is also your responsibility. You are not doing it for yourself, it is also for the benefit of the nation, it is a service to society", he said about the responsibility for new children. In the past, Naidu has echoed the same concerns. He pointed out that the average age of the state's dwellers currently stands at 32, however, it is forecasted to climb up to 40 come 2047.

# Lawrence Bishnoi offers to forgive Salman Khan, but only on one condition

Gangster Lawrence Bishnoi will forgive Salman Khan. But he has one condition for this, which the superstar will have to fulfill by going to Mukam in Rajasthan, about 1161 km from Mumbai.Lawrence Bishnoi himself has said this. The gangster had mentioned this condition in an interview, a video clip of which is once again going viral on social media. In this video clip, Lawrence can be clearly heard saying that the only target of his life is to kill Salman Khan.

**Lawrence Bishnoi's revelation in the viral video clip**

In 2023, news channel ABP aired two interviews with Lawrence Bishnoi in jail. A video clip from one of these interviews is going viral on social media, in which Lawrence Bishnoi claims that the only goal of his life is to kill Salman Khan. He is also saying that he has no other goal in life than to kill Salman.



**Lawrence Bishnoi will forgive Salman Khan**

In the viral video clip, when the anchor asked Lawrence Bishnoi what Salman Khan should do so that he would forgive him. In response to this, Lawrence says that he will forgive Salman, but for this, he will have to go to his community's temple, Mukti Dham Mukam, and apologize. According to Bishnoi, Salman will have to go to Mukam and say that he made an unintentional mistake, which hurt the sentiments of the Bishnoi community, and for that, he apologizes. Lawrence also laid down the condition that Salman would have to apologize by visiting the temple. He will not accept his apology through video.

**Where is the Bishnoi community's temple Mukti Dham?**

The temple where Lawrence Bishnoi is demanding an apology from Salman is located 64.37 km from the district headquarters in Bikaner district of Rajasthan, on the Bikaner-Jodhpur State Highway 20. It is 16.09 km away from Nokha. This temple is built on the tomb of Guru Jambheshwar, the founder of the Bishnoi community, who is also kno wn as Jambhoji. The Bishnoi community considers the blackbuck to be an incarnation of Jambhoji and worships it. Salman Khan is accused of hurting the sentiments of the Bishnoi community by hunting this black buck in 1998 during the shooting of the film 'Hum Saath Saath Hain'.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ స్పోర్ట్స్




రాయల్ సినిమా

## పాక్ క్రికెట్ బోర్డు 'ఢిల్లీ' ప్రతిపాదన.. బీసీసీఐ ససేమిరా!




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఎడిషన్ నిర్వహణపై ఇంకా అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ ఐసీసీ టోర్నీకి భారత్ వెళ్లడం కష్టమే.మరోవైపు పాక్ మాత్రం తమ వద్దే నిర్వహిస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ఈ క్రమంలో బీసీసీఐ ఎదుట పీసీబీ ఓ ప్రతిపాదనను ఉంచిందనే వార్తలూ వచ్చిన సంగతి తెలిసిందే. దానిని మాత్రం బీసీసీఐ నిర్మొహమాటంగా తోసిపుచ్చినట్లు సమాచారం. తమ జట్టు పాకిస్థాన్‌కే రాదని.. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేనే ఆ దిశగా ఆలోచన చేస్తామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్థాన్‌లో టీమ్ఇండియా ఉండేందుకు బీసీసీఐ అంగీకరించడం లేదు. ఈ క్రమంలో భారత్ తన మ్యాచ్ ముగిసిన వెంటనే ఢిల్లీకి లేదా చండీగఢ్‌కు వెళ్లిపోయేలా పీసీబీ ప్రతిపాదన చేసిందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. వాటన్నింటినీ బీసీసీఐ తిరస్కరించిందని.. పాక్‌లో అడుగు పెట్టేదే లేదని స్పష్టం చేసినట్లు వెల్లడించాయి. అయితే, పీసీబీ నుంచి అలాంటి ప్రతిపాదన రాలేదని బీసీసీఐ వర్గాలు పేర్కొనడం గమనార్హం. పాక్‌కు వెళ్లాలా? వద్దా? అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపైనే ఆధార పడి ఉంటుందని తెలిపాయి. మరోవైపు భారత్ తమ దేశానికి రాదని పాక్ కూడా మానసికంగా సన్నద్ధమైందని కథనాలు వచ్చాయి. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్‌లో కాకుండా.. తటస్థ వేదికల్లో నిర్వహించడమే హై బ్రిడ్ మోడల్. ఇప్పటికే గత ఆసియా కప్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ లాభదాయకం కాదని అందరికీ తెలుసు.

**2008 నుంచి..**

ముంబయి ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి పాకిస్థాన్‌లో టీమ్ఇండియా పర్యటించడం లేదు. ఇరు జట్లూ ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. అదీనూ తటస్థ వేదికలపైనే. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ దాయాదుల పోరు జరగనుంది. ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 23న భారత్ – పాక్ తలపడాల్సి ఉంది. ఇక ఫైనల్‌కు లాహోర్‌లోని గడాఫీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఒకవేళ భారత్ తుది పోరుకు చేరినా అక్కడే నిర్వహించాలనే ఉద్దేశంతోనే పాక్ బోర్డు ఉన్నట్లు సమాచారం. కానీ, టోర్నీలో భారత్ ఆడే ప్రతి మ్యాచ్ కూడా తటస్థ వేదికల్లోనే జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రికెట్ పండితుల విశ్లేషణ.

## ఆ సిరీస్ ఓటమికి కారణం నేనే: ధోనీ గత వ్యాఖ్యలు వైరల్



న్యూజిలాండ్‌తో తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే భారత్ ఆలౌటైన సంగతి తెలిసిందే. రెండో ఇన్నింగ్స్‌లో రాణించినా.ఓటమి మాత్రం తప్పలేదు. వర్షం కారణంగా బెంగళూరు పిచ్ తొలుత పేస్ బౌలర్లకు సహకరించింది. కానీ, టాస్ నెగ్గిన భారత కెప్టెన్ రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆ నిర్ణయం పూర్తిగా తప్పైందని.. దానికి కారణం తానేనని మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హిట్‌మ్యాన్ వ్యాఖ్యానించాడు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల ఘోర వైఫల్యాన్ని ఇతరులపై నెట్టేయకుండా బాధ్యత తీసుకున్న రోహిత్‌పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇదే సమయంలో ధోనీ గతంలో చేసిన వ్యాఖ్యలను అభిమానులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ధోనీలా రోహిత్ కూడా జట్టు ఓటమికి బాధ్యత తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంతకీ ధోనీ ఏమన్నాడు? ఏ సిరీస్‌లో అలాంటి వ్యాఖ్యలు చేశాడంటే?ధోనీ నాయకత్వంలోని టీమ్ఇండియా 2011-12 సీజన్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో ఘోర ఓటమిని భారత్ చవిచూసింది. జట్టులో సీనియర్లు ఉన్నా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ఈ క్రమంలో తమ ఓటమికి నైతికంగా తనదే బాధ్యత అని వ్యాఖ్యానించిన ధోనీ సీనియర్ క్రికెటర్లను వెనకేసుకొచ్చాడు. "ఆసీస్ చేతిలో ఓటమికి నేనే బాధ్యుడిని. ఈ జట్టుకు నాయకుడిగా వ్యవహరించా. కాబట్టి, సిరీస్ కోల్పోవడానికి ప్రధాన కారణం కూడా నేనే. అందుకే, నన్ను నేను నిందించుకుంటున్నా. ఈ సిరీస్‌లో సీనియర్లు కూడా గొప్పగా రాణించలేకపోయారు. అయితే, వారు ఆడిన విధానంలో ఎలాంటి పొరపాటు లేదు. వారికి ఎంతో అనుభవం ఉంది. వాటన్నింటినీ కుర్రాళ్లతో పంచుకుంటూ ఉంటారు. రాబోయే ఇంగ్లండ్ సిరీస్‌లో సీనియర్లను పక్కన పెట్టాలనే సూచనలు వస్తున్నాయి. ఇలాంటి విషయంపై చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారి అనుభవాన్ని తక్కువ చేయడానికి లేదు" అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఆస్ట్రేలియాపై అద్భుత రికార్డులు ఉన్న రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ కూడా ఆ పర్యటనలో ఉత్తమ ప్రదర్శన చేయలేకపోయారు. వారిద్దరికి అదే చివరి పర్యటన కావడం గమనార్హం.

**ధోనీని సమం చేసిన రోహిత్**

కెప్టెన్‌గా ధోనీ 60 టెస్టు మ్యాచుల్లో భారత జట్టును నడిపించాడు. ఇందులో 27 విజయాలు సాధించగా.. 18 ఓటములు, 15 డ్రాగా ముగిశాయి. ఓడిపోయిన 18 మ్యాచుల్లో 15 విదేశాల్లోనే కావడం గమనార్హం. స్వదేశంలో మూడు మ్యాచుల్లో భారత్ ఓడింది. ఇప్పుడు కివీస్ చేతిలో ఓటమితో రోహిత్ శర్మ ఓ అనవసరపు రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. స్వదేశంలో 12 ఏళ్ల తర్వాత ఒక క్యాలెండర్ ఇయర్‌లో రెండు టెస్టులను ఓడిపోవడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది జనవరిలో ఇంగ్లండ్ చేతిలో భారత్‌కు పరాజయం ఎదురైన సంగతి తెలిసిందే. అదేవిధంగా స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోయిన సారథుల జాబితాలోనూ రోహిత్ చేరాడు. గతంలో ఎంఎస్ ధోనీ, సౌరభ్ గంగూలీ, సచిన్, బిషన్ సింగ్ బేడీ కూడా మూడేసి టెస్టుల్లో ఓడిపోయారు. రోహిత్ ఇప్పటి వరకు మొత్తం 20 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించగా.. 12 మ్యాచుల్లో గెలిపించాడు. ఐదింట్లో ఓడిపోగా.. మూడు డ్రాగా ముగిశాయి.

## మీనాక్షికి మంచి రోజులొచ్చినట్టేనా..?



సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆ తర్వాత వరుసగా యువ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది. ఐతే మహేష్ బాబుతో గుంటూరు కారం, తమిళ హీరో దళపతి విజయ్ తో గోట్ సినిమాలో నటించిన మీనాక్షి ఆ సినిమాలతో పెద్దగా మెస్మరైజ్ చేసింది ఏమి లేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పుడు వరుస సినిమాలతో రాబోతుంది. ముఖ్యంగా నెల రోజుల్లోనే 3 సినిమాలతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది మీనాక్షి చౌదరి.మీనాక్షి చౌదరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తో లక్కీ భాస్కర్ సినిమా చేస్తుంది. ఆ సినిమా నవంబర్ ఫస్ట్ వీక్ రిలీజ్ అవుతుంది. ఇదే కాకుండా విశ్వక్ సేన్ తో మెకానిక్ రాకీ, వరుణ్ తేజ్ మట్కా సినిమాల్లో నటిస్తుంది. ఐతే ఈ సినిమాలన్నిటిలో కూడా మీనాక్షి లీడ్ హీరోయిన్ గా నటించడం విశేషం. తప్పకుండా ఈ సినిమాల ఫలితాలు అమ్మడి కెరీర్ కి మంచి బూస్ట్ ఇస్తాయని చెప్పొచ్చు.మంచి ఫాంలోకి రావాల్సిన టైం లో మీనాక్షి ఇలా సైడ్ రోల్స్ చేయడంతో ఆడియన్స్ షాక్ అయ్యారు. కానీ అమ్మడు త్వరగానే తిరిగి కరెక్ట్ రూట్ లోకి వెళ్తుంది. రాబోతున్న సినిమాల్లో ఏ ఒక్క రోల్ క్లిక్ అయినా సరే మీనాక్షికి మంచి రోజులు వచ్చినట్టే అని చెప్పొచ్చు. అటు మహేష్, విజయ్ లాంటి హీరోలతో చేసినా యువ హీరోలకు అమ్మడు బెస్ట్ ఆప్షన్ అనిపిస్తుంది. ఎలాగు తన ఛార్మింగ్ తో ఎట్రాక్ట్ చేస్తున్న ఈ అమ్మడు కొద్దిగా ట్రై చేస్తే సౌత్ టాప్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ కూడా ఉంది.మీనాక్షి కూడా తన ప్రతి సినిమాకు తన ఫుల్ ఎఫర్ట్స్ పెట్టేస్తుంది. రాబోయే సినిమాలకు అమ్మడికి కాస్త లక్ ఫేవర్ చేస్తే మాత్రం మీనాక్షి మేనియా కొనసాగించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మరి మీనాక్షి లక్ ఎలా ఉంది.. ఈ 3 సినిమాల తర్వాత అమ్మడి ఫేట్ మారుతుందా లేదా అన్నది చూడాలి. విశ్వక్, దుల్కర్, వరుణ్ తేజ్ ముగ్గురు యువ హీరోలతో మీనాక్షి మూవీస్ ఆమె కెరీర్ కు ఎంతమేరకు హెల్ప్ అవుతాయన్నది చూడాలి.

## అఖిల్ చేసేది నాగ్ కథేనా..?



అక్కినేని ఫ్యామిలీ నుంచి చాలా మందే హీరోలుగా పరిచయం అయ్యారు. కానీ, అందులో కొందరు మాత్రమే వరుసగా హిట్లు అందుకుని సత్తా చాటగా.. ఒక్కరు మాత్రం చాలా కాలం పాటు సక్సెస్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. అతడే హ్యాండ్సమ్ హీరో అఖిల్. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' సక్సెస్ కొట్టిన అతడు.. 'ఏంజెంట్'తో నిరాశ పరిచాడు. దీంతో అప్పటి నుంచి బ్రేక్‌లోనే ఉండిపోయాడు.బిగ్గెస్ట్ హిట్ కోసం వేచి చూస్తోన్న అక్కినేని అఖిల్.. ఇప్పటి వరకూ తన కొత్త సినిమాను ప్రకటించలేదు. కానీ, దీనిపై సమాచారం అయితే బయటకు వచ్చేసింది. ఈ యంగ్ హీరో ఇప్పటికే 'వినరో భాగ్యము విష్ణు కథ' ఫేం మురళీ కృష్ణతో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అక్కినేని నాగార్జున భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారని కూడా తెలిసింది.అక్కినేని అఖిల్ నటించబోయే సినిమాకు సంబంధించిన స్టోరీ లైన్ గురించి కూడా ఓ న్యూస్ ఇప్పటికే బయటకు వచ్చింది. దీని ప్రకారం ఈ చిత్రం తిరుపతి బ్యాగ్‌డ్రాప్‌తో పిరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందబోతుందట. ఈ వివరాలు రివీల్ అయినప్పటి నుంచీ ఈ సినిమా స్టోరీపై ఎన్నో రకాల ఊహాగానాలు కూడా ఫిలిం నగర్ పరిసర ప్రాంతాల్లో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి.హ్యాండ్సమ్ హీరో అక్కినేని అఖిల్ నటించబోయే కొత్త సినిమా కథ గురించి ప్రచారాలు జరుగుతోన్న సమయంలోనే ఓ షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సమాచారం ప్రకారం.. అక్కినేని నాగార్జున హీరోగా అప్పుడెప్పుడో వచ్చిన 'గోవింద గోవింద' సినిమా తరహాలోనే అఖిల్ సినిమా కూడా ఉండబోతుందట. ఫాంటసీ ఎలిమెంట్లతో తెరకెక్కనుందని గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి.కింగ్ నాగార్జున – రాంగోపాల్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన 'గోవింద గోవింద' మూవీ సైతం తిరుపతి బ్యాగ్‌డ్రాప్‌తోనే వచ్చింది. అందులో వర్మ తనదైన శైలిలో ఫాంటసీ సీన్స్ యాడ్ చేసి డిఫరెంట్ సబ్జెక్టుగా మార్చారు. తిరుమల దేవాలయం, అందులోని శ్రీవారి ఆభరణాలు, విగ్రహం నేపథ్యంతో ఈ చిత్రం సాగుతుంది. ఇప్పుడు అఖిల్ నటించే సినిమా కూడా ఇదే తరహాలో ఉండే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. కానీ, ఈ వార్త తెలిసిన వాళ్లంతా అఖిల్ చేసేది నాగార్జున సినిమా రీమేకా అని అనుకుంటున్నారు. నిజానికి అది కాదని తెలుస్తోంది. యువ దర్శకుడు మురళి పూర్తిగా కొత్త తరహా కథ రాసుకున్నట్లు తెలుస్తోంది.హిట్ కొట్టాలన్న కసి మీద ఉన్న అఖిల్.. కొత్త సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఇందులో అతడి గెటప్, బాడీ లాంగ్వేజ్ పూర్తి డిఫరెంట్‌గా ఉండేలా ప్లాన్ చేశారట. ఇందుకోసం ఈ అక్కినేని కుర్రాడు చాలా కసరత్తులు చేస్తున్నాడని సమాచారం. ఇక, ఈ మూవీ ప్రకటన మరికొద్ది రోజుల్లోనే రానుందని తెలిసింది.

## అఖండ 2 కోసం ఓ పాన్ ఇండియా స్టార్



సాధారణంగా సినీ రంగంలో ఒక్క హిట్ కొట్టాలంటే అన్నీ కలిసి రావాలి. అలాంటిది కొందరు హీరోలు మాత్రం సక్సెస్‌ల మీద సక్సెస్‌లను సొంతం చేసుకుంటూ దూసుకుపోతోన్నారు. అలాంటి వారిలో నటసింహ నందమూరి బాలకృష్ణ ఒకరు. 'అఖండ'తో హిట్ ట్రాక్ ఎక్కిన ఆయన.. అక్కడి నుంచి ఏమాత్రం వెనక్కి తిరిగి చూడకుండా వెళ్తున్నారు. ఈ ఊపులోనే కొత్త చిత్రాలను కూడా వేగంగా చేసేస్తున్నారు.నందమూరి బాలకృష్ణ ఇప్పుడు బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను చేస్తున్నారు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగానే సాగుతోంది. ఇదిలా ఉండగానే ఈ సీనియర్ స్టార్ హీరో తన తదుపరి సినిమాను కూడా లైన్‌లో పెట్టుకున్నారు. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను రూపొందించబోయే ఇది గతంలో హిట్ అయిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా రానుంది. అందుకే దీనికి 'అఖండ 2.. తాండవం' అనే టైటిల్ పెట్టారు.సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'అఖండ 2' సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలను ఇటీవలే కంప్లీట్ చేసుకున్నారు. ఆరోజు ఈ చిత్రం మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీని ద్వారా ఈ మూవీపై అంచనాలను సైతం పెంచేశారు. ఇక, ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో ఐదు భాషల్లో రూపొందిస్తున్నట్లు కూడా వెల్లడించారు. అందుకు తగ్గట్లే ఈ ఫిల్మ్‌కు భారీ బడ్జెట్‌ను కూడా పెట్టబోతున్నారు.'అఖండ 2' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో రూపొందనున్న నేపథ్యంలో ఈ చిత్రం కోసం దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న నటీనటులనే తీసుకోవాలని బోయపాటి శ్రీను భావిస్తున్నట్లు తెలిసింది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో విలన్ రోల్ కోసం పేరున్న స్టార్ హీరోనే ఎంపిక చేయాలని ప్లాన్ చేశారట. ఇందులో భాగంగానే బాలీవుడ్‌లోని ఓ బడా హీరోపై బోయపాటి ఫోకస్ చేసినట్లు తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది.నందమూరి బాలకృష్ణకు ఓ రేంజ్ ఉంది. దీనికితోడు హిట్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'అఖండ 2' కోసం ఏకంగా బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్‌ను తీసుకోవాలని చూస్తున్నారట. త్వరలోనే ఆయనకు బోయపాటి శ్రీను కథను వినిపించబోతున్నట్లు తెలిసింది. ఆయన ఓకే అంటే వెంటనే షూట్ కూడా ప్రారంభిస్తారని అంటున్నారు. ఒకవేళ సంజయ్ దత్ ఒప్పుకోని పక్షంలో మరో హిందీ హీరోనే చూస్తారని సమాచారం. ఎందుకంటే పాన్ ఇండియా సినిమా కావున హిందీ నుంచి కూడా క్రేజ్ రావాలనే విధంగా ఆలోచిస్తున్నారు.'సింహా', 'లెజెండ్', 'అఖండ' వంటి హ్యాట్రిక్ హిట్ల తర్వాత బాలయ్య – బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతోన్న 'అఖండ 2' సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నందమూరి తేజస్విని సమర్పణలో నిర్మిస్తున్నారు. ఇందులో ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రను చేస్తోంది. థమన్ ఈ మూవీకి సంగీతం ఇస్తున్నాడు. త్వరలోనే ఈ సినిమా షూట్ ప్రారంభం కాబోతుంది.

## వరుణ్ తేజ్.. ఈసారి మామూలు హిట్టు సరిపోదు!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ 'మట్కా' సినిమాతో నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రంగా ఈ మూవీ సిద్ధం అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో మూవీ ఉంది. భారీ బడ్జెట్ తో రజిని తాళ్లూరి, విజయ్ కుమార్ తీగల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వైజాగ్ బ్యాక్ డ్రాప్ లో మాఫియా కథాంశంతో ఈ చిత్రాన్ని దర్శకుడు కరుణ కుమార్ రెడీ చేస్తున్నాడు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన టీజర్ కి కొంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.అయితే తరువాత రిలీజ్ అయిన సాంగ్ ఆశించిన స్థాయిలో రీచ్ కాలేదు. 'మట్కా' సినిమా పైన వరుణ్ తేజ్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. ఈ సినిమాలో మూడు డిఫరెంట్ లుక్స్ లో వరుణ్ తేజ్ కనిపించబోతున్నాడు. 3 టైమ్ పీరియడ్స్ లో మామూలు రౌడీ నుంచి 'మట్కా' కింగ్ గా వరుణ్ తేజ్ ఎలా ఎదిగాడు అనేది ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించింది.ఇదిలా ఉంటే వరుణ్ తేజ్ కి ఈ సినిమాతో సక్సెస్ చాలా అవసరం అని చెప్పాలి. వరుణ్ తేజ్ నుంచి చివరిగా వచ్చిన 'గని', 'గాండీవదారి అర్జున', 'ఆపరేషన్ వాలంటైన్' సినిమాలు బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారాయి. భారీ బడ్జెట్ లతో తెరకెక్కిన ఈ సినిమాలు చాలా తక్కువ కలెక్షన్స్ సాధించాయి. బ్రేక్ ఈవెన్ లో సగం కూడా అందుకోలేదు. ఈ సినిమాల ప్రభావంతో వరుణ్ తేజ్ మార్కెట్ కూడా డ్రాప్ అయిపోయింది. అయితే 'మట్కా' మూవీ మరల తనని మార్కెట్ లో స్ట్రాంగ్ గా నిలబెడుతుందని వరుణ్ తేజ్ అనుకుంటున్నారు.ఏదో మామూలు హిట్ కొడితే సరిపోదు. స్ట్రాంగ్ గా డబుల్ ప్రాఫిట్స్ అంధించి తన స్టార్ ఇమేజ్ ని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అందరికి కనెక్ట్ అయ్యే మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో వస్తోన్న చిత్రం కావడంతో మూవీపైన కొంత బజ్ క్రియేట్ అయ్యింది. అయితే ఈ బజ్ అతనికి భారీ ఓపెనింగ్స్ ని తీసుకొచ్చే రేంజ్ లో లేదని ట్రేడ్ వర్గాలలో వినిపిస్తోంది. కనీసం మెగా ఫ్యాన్స్ దృష్టిని కూడా ఈ మూవీ ఆకర్షించలేదని కొంతమంది అంటున్నారు. మరో వైపు నవంబర్ 14న కోలీవుడ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కంగువా' రిలీజ్ అవుతోంది.ఆ సినిమాని తట్టుకొని 'మట్కా' ఎంత వరకు నిలబడుతుందనేది కూడా ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. 'కంగువా' మూవీ పైన భారీ హైప్ నెలకొని ఉంది. ఇది కోలీవుడ్ ఇండస్ట్రీకి చాలా ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్. తమిళనాట 'కంగువా' ని కాదని 'మట్కా' ని ఎంకరేజ్ చేసే ఛాన్స్ ఉండదని సినీ విశ్లేషకుల మాట. ఈ ప్రతికూలతని తట్టుకొని వరుణ్ తేజ్ బాక్సాఫీస్ పరీక్షలో ఈ సారి పాస్ అవుతాడా లేదా అనేది చూడాలి.

## బఘీర' ట్రైలర్: 'దేవుడు ఎందుకు రాడు?'

కన్నడ మూవీ ఉగ్రం ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీ మురళి నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ బఘీర. స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కథ అందించిన ఆ సినిమాకు డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. కేజీఎఫ్ సిరీస్ చిత్రాల నిర్మాణ సంస్థ హొంబలే ఫిలింస్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు. క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు.ప్రకాష్ రాజ్, రంగాయన రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్ వంటి టాలెంటెడ్ యాక్టర్స్ భాగమైన బఘీర మూవీ.. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానుంది. టాలీవుడ్ లో శ్రీ మురళికి ఫస్ట్ రిలీజ్ ఇదే. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ఎల్ ఎల్ పీ.. బఘీరను విడుదల చేయనుంది. అయితే తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు.అమ్మా.. దేవుడు రామాయణం, మహాభారతం అని ఎప్పుడూ ఒక్కొక్కసారి వస్తాడు. ఎప్పుడు ఎందుకు రాడు? అని కూతురు అడగ్గా అప్పుడు.. దేవుడు అన్నిసార్లు రాడు.. సమాజంలో పాపాలు మితి మీరినప్పుడు, మంచిని చెడు తొక్కేసినప్పుడు.. సమాజంలో కుళ్ళు పెరిగినప్పుడు, మనుషులు మృగాళ్లు అయినప్పుడు ఆయన ఆ అవతారమెత్తుతాడు అంటూ అమ్మ చెబుతున్నట్లు బ్యాక్ గ్రౌండ్ లో వచ్చిన డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమైంది.దేవుడిలాగే కాదు.. అప్పుడప్పుడు రాక్షసుడిలా కూడా రావచ్చు.. అంటూ చెబుతుండగా హీరో శ్రీ మురళి (బఘీర)గా ఎంట్రీ ఇచ్చారు. అనేక మంది హతమార్చుతూ కనిపిస్తుంటారు. మధ్యలో హీరోయిన్ తో లవ్ ట్రాక్ ను చూపించారు. అయితే బఘీర చంపుతున్నది క్రిమినల్స్ ను సర్..

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com